WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఫిబ్రవరి 15, 2025 | సంపుటి - 21 | సంచిక 150 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్

కొరడా ఝులిపిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

- తనిఖీల్లో నాణ్యతలేని చికెన్ గుర్తింపు
- 500 క్వింటాళ్లకు పైగా కుళ్లిన చికెన్ సీజ్



2

బంజారాల ఆరాధ్యదైవం

## సేవాలాల్

- సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట
- రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలకు సర్కార్ శ్రీకారం
- నాలుగేండ్లుగా ఘనంగా వేడుకలు
- నేడు సేవాలాల్ మహారాజ్ జయంతి

4

బంజారాలు సంత్ సేవాలాల్ మహరాజ్‌ను ఆరాధ్య దైవంగా పూజిస్తారు.. పూర్తిగా శాఖాహారి ఐన ఆయన మనుష్యులందరూ ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలని బోధించారు. బంజారాల జీవితాల్లో సుఖ సంతోషాలు నింపేందుకు కృషి చేశారు.



అమెరికా శాంతి చర్చలకు

## భారత్ మద్దతు



ద్వైపాక్షిక బంధం మరింత బలోపేతం

- అక్రమ వలసదారుల సమస్య అన్ని దేశాలది
- ఇరుదేశాల మధ్య కీలక ఒప్పందాలు
- ట్రంప్‌తో భేటీ సందర్భంగా ప్రధాని మోడీ



సుంకాలపై వెనక్కి

## తగ్గేది లేదు

- మీ చర్యలకు..మా ప్రతి చర్యలు ఉంటాయి
- మీరు తగ్గిస్తే..ఆ మేరకు మేము తగ్గుతాం
- ప్రధాని మోడీతో భేటీలో తేల్చేసిన ట్రంప్

సీమాంతర ఉగ్రవాదంపై

## ఏకపక్ష నిర్ణయం





- పాక్ హక్కులకు భంగం కలిగేలా ఒప్పందం
- ట్రంప్, మోడీ ప్రకటనపై పాక్ అభ్యంతరం

వివరాలు 2లో..

ఆదాయ.. ఉపాధి వనరుగా

# పర్యాటకం...

సెమీ అర్బన్, రూరల్ జోన్లలో పర్యాటకానికి ప్రోత్సాహకాలు



అటవీ, ఐటీ, టీజీఐఐసీ, మెడికల్, స్పోర్ట్స్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రధాని మోడీ అసలు బీసీయే కాదు

- కులగణన సర్వేపై బీజేపీ, బీఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం
- జనగణను తప్పించుకునేందుకే బీజేపీ విమర్శలు
- రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన
- గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సీఎం వ్యాఖ్యలు



**హైదరాబాద్, (నినాదం):**

రాష్ట్రానికి ఆదాయం సమకూర్చడమే కాకుండా ఎక్కడికక్కడ యువతకు ఉపాధి కల్పించే వనరుగా పర్యాటక శాఖ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పర్యాటకులను ఆకర్షించే వనరులు మనకు ఎన్నో ఉన్నా, గతంలో ప్రచారంపైన శ్రద్ధ చూపకపోవడం.. వినూత్న పద్ధతిలో ఆలోచించకపోవడంతో ఈ రంగంలో ఆశించిన ప్రగతి కనిపించలేదన్నారు. తెలంగాణ ఘన చరిత్రను వర్తమానానికి అనుసంధానిస్తూ.. భవిష్యత్‌కు బాటలు వేసేలా పర్యాటక శాఖను తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. పర్యాటక శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారికి ప్రోత్సాహకాలు కల్పించాలని సీఎం తెలిపారు. నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్‌లో బోట్ హౌస్ అందుబాటులో ఉంచాలని, డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు తెలంగాణను వేదికగా మార్చాలని సీఎం సూచించారు. ఆలయాలు, పులుల అభయారణ్యాలకు పర్యాటకంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని...

▸▸తరువాయి 2లో

బ్యాంకులకు వచ్చే

## రైతులను గౌరవించాలి

- రైతులు రుణాలు చెల్లించకుంటే తలుపులు ఎత్తుకెళ్తారా
- వేలకోట్లు ఎగవేస్తున్న వారి నుంచి రికవరీ చేశారా
- నాబార్డ్ సమావేశంలో బ్యాంకుల తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, (నినాదం):**

తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటిగేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును మంత్రి తీవ్రంగా తప్పు పట్టారు. వేలకోట్లు ఎగవేసిన వారి నుంచి రికవరీ ఎలా చేస్తున్నారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా ప్రజల్లో ఆగ్రహం రాగలదన్నారు.

వివరాలు 2లో..

## గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

దంపుయార్డుతో కలుషాన్ని నెత్తిన వేయకండి

- గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం



బయో ఏషియా

## సదస్సుకు రండి

- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు ఆహ్వానం
- పారిశ్రామికాభివృద్ధికి సహకరించాలని కోరిన మంత్రి శ్రీధర్ బాబు



2

లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ రంగాలకు చెందిన ఇన్నోవేటర్స్, పాలసీ మేకర్స్, ఇండస్ట్రీ లీడర్స్ ను ఈ సదస్సు ద్వారా ఒకే వేదికపైకి తీసుకొస్తున్నాం : మంత్రి

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే

## తెలంగాణకు మేలు

- పదేళ్ల బిఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలన్న కిషన్ రెడ్డి



4

## స్వచ్ఛాంధ్ర మనందరి కార్యక్రమం

- మిషన్‌లో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి
- పరిశుభ్రతను ఒక బాధ్యతగా తీసుకోవాలి
- పిసిబి గాలి నాణ్యతను పరిశీలించాలి
- 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు
- మొదటి స్థానంలో ఎన్టీఆర్...చివరి స్థానంలో అల్లూరి జిల్లా
- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

5లో..






2

యాసిడ్ దాడి ఘటనపై రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీతో మాట్లాడిన మంత్రి.. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబసభ్యులతోనూ మంత్రి ఫోన్‌లో మాట్లాడారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైతే బెంగళూరుకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. నిందితుడిని ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించరాదని పోలీసులను ఆదేశించారు.



- తీవ్ర గాయాలైన యువతి.. ఆస్పత్రికి తరలింపు
- మెరుగైన వైద్యం అదించాలని సిఎం ఆదేశం
- నిందితుడిని కఠినంగా శిక్షించాలని సూచన
- ఇలాంటి ఘటనలు సహించబోమన్న మంత్రులు

రవాణాపర సమస్యలకు

## పరిష్కారం చూపాలి

- రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి
- నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం సూచన



5

నూతనంగా నియమితులైన ఆర్‌టిఎ సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సమాచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు

## ఊరట

షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన నాంపల్లి సెషన్స్ కోర్టు



2

సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచీకత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.

ఇసుక అక్రమాలపై...



## ఫోకస్

అప్రమత్తమైన యంత్రాంగం

సీఎం ఆదేశాలతో అదుపులోకి పరిస్థితి

**నల్లగొండ, (నినాదం):**

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించా లని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించడంతో జిల్లా అధికారుల్లో కదలిక వచ్చింది. అలాగే సిఎస్ కూడా సమీక్షించి కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. దీంతో పరిస్థితి దారికి వస్తోంది. ఇసుక అందుబాటులో లేక ఏడాదిగా నిలిచిపోయిన నిర్మాణ పనులు పుంజుకునే అవకాశాలున్నాయి. ఇసుక రీచ్‌లను గుర్తించేందుకు మీనమేషాలు లెక్కపెట్టిన మైనింగ్ అధికారులు అక్రమ దందాను అడ్డుకునేందుకు తమ శాఖలో సరిపడా స్టాఫ్ లేదని చెబుతూ వచ్చారు.



4

మతిస్థిమితం కోల్పోయిన

## కెటిఆర్

- అభివృద్ధిని చూసి ఓర్వేలేక తరచూ విమర్శలు
- జూదాలకు నిలయంగా తెలంగాణను మార్చారు
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ విమర్శలు



వివరాలు 2లో..

## అందరి చూపు బీసీల వైపే

- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా రాజకీయాలు
- బిసి నినాదంతో అడుగులేస్తున్న పార్టీలు
- కులగణన సర్వే ద్వారా లబ్ధి పొందాలన్న ఎత్తుగడలు

**నిజామాబాద్, (నినాదం):**

స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అందరిదీ బిసిల దారిగా మారింది. బిసిలపై గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రేమను ఒలకబోస్తున్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బిసి బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నారు.



4

# సీమాంతర ఉగ్రవాదంపై ఏకపక్ష నిర్ణయం

ఇస్లామాబాద్: సీమాంతర ఉగ్రవాదంపై భారత్ అమెరికా సంయుక్త ప్రకటన ఏకపక్ష మంటూ పాకిస్థాన్ విమర్శించింది. ట్రంప్,మోడీ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో సీమాంతర ఉగ్రవాదానికి తన భూభాగం వాడుకోకుండా పాక్ చూసుకోవాలని పేర్కొన్నారు. దీనికి పాక్ విదేశాంగ శాఖ ఇది పూర్తిగా ఏకపక్షంగా ఉందని ఆరోపించింది. ముంబై దాడుల కుట్రదారు తహవూర్ రాణా అప్పగింతకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ' తహవూర్ రాణా అప్పగింతకు నా కార్యవర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచంలో అత్యంత భయంకరమైన వ్యక్తుల్లో ఒకడైన అతడు భారత్‌లో విచారణ ఎదుర్కోవాలి ' అని ట్రంప్ పేర్కొన్నారు. ఆ తర్వాత సంయుక్త ప్రకటనలో తప్పుపట్టారు. దీనిపై ఇస్లామాబాద్ లోని పాక్ విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. భారత్ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని విస్మరించారంటూ ఆరోపించారు. ' ఇది పూర్తిగా ఏకపక్షం. తప్పుదోవ పచ్చించేది. దౌత్య నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. పాక్ త్యాగాలను లెక్కలోకి తీసుకోకుండానే దీనిలో చేర్చారు. ఇలాంటివి భారత ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదాన్ని ఏమాత్రం కప్పిపెట్టలేవు. ' అని పాక్ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో రక్షణ పరంగా భారత్‌కు టెక్నాలజీ , ఆయుధాల సరఫరాపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రాంతీయ సమతుల్యతను దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.న భారత్‌కు ఎఫ్ 35 విమానాలు సహా పలు ఆయుధాలు విక్రయించేందుకు ట్రంప్ ఆసక్తిని ప్రకటించిన సంగతి తెలిసిందే.

# బయో ఏషియా సదస్సుకు రండి

**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 25, 26 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించనున్న "బయో ఏషియా 2025" సదస్సుకు హాజరు కావాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ రంగాలకు చెందిన ఇన్నోవేటర్స్, పాలసీ మేకర్స్, ఇండస్ట్రీ లీడర్స్ ను ఈ సదస్సు ద్వారా ఒకే వేదికపైకి తీసుకొస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. తెలంగాణ లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. పారిశ్రామికాభివృద్ధిలో ఇతర రాష్ట్రాల కంటే వేగంగా దూసుకెళ్తున్న తెలంగాణ కు కేంద్రం అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లా రుక్మాపూర్, జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మెగా లెదర్ పార్కులు, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్ మెంట్ కార్పొరేషన్(ఎన్ఐసీడీసీ) జహీరాబాద్ నోడ్ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రపంచస్థాయిలో తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను పెంచేందుకు దోహదపడే ఓసాకా ఎక్స్ పో 2025 సదస్సులో పాల్గొనేందుకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ అధికారికంగా లేఖను అందజేశారు. బయో ఏషియా సదస్సులో పాల్గొనేందుకు అంగీకరించిన కేంద్ర మంత్రిని మంత్రి శ్రీధర్ బాబు సన్మానించారు.

# మతిస్తిమితం కోల్పోయిన కెటిఆర్

**నిజామాబాద్, (నినాదం):**

కేటీఆర్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కేటీఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేటీఆర్ కు దమ్ము, ధైర్యం ఉంటే సిరిసిల్లలో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డిని రాజీనామా చేయాలనడం హాస్యాస్పదమన్నారు. సోషల్ మీడియా, పింక్ మీడియాను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఎవరేం చేసినా మళ్లీ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వం ఎలా నడస్తుందో చూస్తానని కెటిఆర్ అనడం సరైనది కాదు సూచించారు. ప్రభుత్వాన్ని ఎలా నడపాలో తమకు తెలుసన్నారు. 60 వేల కోట్లు ఉన్న అప్పులను 6 లక్షల కోట్లకు తీసుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమాజాన్ని మద్యానికి బానిసలుగా చేశారని చెప్పారు.తెలంగాణను క్యాసినో హబ్‌గా కెటిఆర్ మార్చారని ఆరోపించారు. ఆధునిక హంగులతో విదేశాల్లో ఆడే క్యాసినో, జూదాలు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫాంహౌస్‌లో జరగడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. కెటిఆర్ బావమరిది ఇంట్లో ఓ పార్టీలో కొకైన్ పట్టుబడిరదని ఆయన గుర్తు చేశారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌ స్‌లో జరుగుతున్న అక్రమాలకు ముమ్మాటికీ బాధ్యుడు కెటిఆర్ అని ఆయన ఆరోపించారు. దొంగలకు లీజుకు ఇస్తే వాళ్ళు దొంగలే అవుతారన్నారు. ఇక పోలీసుల అండర్ కవర్ ఆపరేషన్‌లో భాగంగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫాంహౌస్ గుట్టు బయట పడిరదన్నారు. కెసిఆర్ కుటుంబంలో నలుగురు వాళ్ల కోసం మాత్రమే పోరాటం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బిఆర్ఎస్ హయంలో ఇచ్చిన పర్మిషన్‌తో రెండేళ్ల నుంచి ఈ పందెలు జరుగుతున్నాయన్నారు. పది మంది ఎమ్మెల్యేలు ఎందుకో పార్టీ ఫిరాయించారో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలన్నారు. హీరో కావడానికి కెటిఆర్ జీరో పనులు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.

# బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలి

ఇలాంటి చర్యలు సరికావని బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు. అయితే మరి వేలకోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు.రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత వాళ్లు ఎగ్గొట్టింది ఎంత ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు మంత్రి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకర్లు మరింత సహకరించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు అందించాల్సిన అవసరాన్ని బ్యాంకర్ల దృష్టికి తీసుకెళ్లారు. పశుపోషణ, మత్స్యపరిశ్రమ, కృషి ఆధారిత పరిశ్రమలు వంటి రంగాల్లో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, పోషకాహార భద్రతను మెరుగుపరచడం కోసం చిరు ధాన్యాల సాగు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. చిరు ధాన్యాల ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, నాబార్డ్ ప్రతినిధులు, బ్యాంకింగ్ రంగ ప్రముఖులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఊరట

**హైదరాబాద్, (నినాదం):** అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్‌రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు వాయిదా వేస్తూ జడ్జి రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని.. ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావుకు జగన్ 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో ఈరోజు సాయంత్రం లేదా రేపు ఉదయం ప్రణీత్ రావు బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# అమెరికా శాంతి చర్చలకు భారత్ మద్దతు

వాషింగ్టన్: అమెరికాలో వైట్‌హౌస్‌లో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం కీలకమైన సమావేశం జరిగింది. ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ప్రధాని మోదీతో ఆయన మొదటిసారి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలను పెంచడం, సుంకాల సవరణ, భవిష్యత్తులో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు సాగాయి. ప్రధాని మోదీ మాట్లాడుతూ భారత్ ఎప్పటికీ శాంతి వైపే ఉంటుందని, శాంతి కోసం చేసే చర్యలకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. జాతీయ ప్రయోజనాలు, శాంతి కోసం చేసే ప్రయత్నాల విషయంలో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ క్రమంలో భారత్-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. భారత్, అమెరికా సుసంపన్న ప్రజాస్వామ్య దేశాలుగా నిలవాలని, మానవాళి సంక్షేమం కోసం కలిసి పనిచేస్తే, అది ప్రపంచానికి మంచి మార్గదర్శకత్వం అవుతుందని మోదీ అన్నారు. ఎలాన్ మస్క్‌తో మోదీ బేటీ. స్పేస్, టెక్నాలజీ, మొబిలిటీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో భారత్ చేసే సంస్కరణలు, గవర్నమెంట్, మాక్సిమమ్ గవర్నెన్స్ వైపుగా చేయగలిగే ప్రయత్నాల గురించి ఎలాన్ మస్క్‌తో చర్చించానని ప్రధాని మోదీ తెలిపారు. ప్రధాని మోదీ అక్రమ వలసదారులపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ వలసదారులకు దేశంలో ఉండే హక్కు రాదు. ఇది అంతర్జాతీయ సమస్య. ఏ దేశం అయినా తమ హోదాను పాటించాల్సి ఉంటుందని తెలిపారు. అమెరికాలో భారత రాయబార కార్యాలయాలను మరింత విస్తరించడానికి ప్రధాని మోదీ నిర్ణయం తీసుకున్నారు. మరిన్ని భారత రాయబార కార్యాలయాల విషయంలో లాస్‌ఏంజెల్స్, బోస్టన్ నగరాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నామని ప్రధాని ప్రకటించారు. కాగా ప్రధాని మోదీతో పాటు ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొన్నారు. అమెరికా పర్యటనకు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆత్మీయ ఆతిథ్యమిచ్చారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఈసందర్భంగా భారత ప్రధానికి ట్రంప్ ప్రత్యేక బహుమతి అందజేశారు. తాను స్వయంగా రాసిన 'అవర్ జర్నీ టుగెదర్' అనే పుస్తకాన్ని కానుకగా ఇచ్చారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న కీలక సందర్భాలు, ప్రధాన ఈవెంట్లతో కూడిన ఫొటోబుక్ ఇది. అనంతరం వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఇరు దేశాల పరస్పర వాణిజ్య, రక్షణబంధం బలోపేతానికి కట్టుబడి ఉన్నట్లు దేశాధినేతలు తెలిపారు. అమెరికా పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ భారత్‌కు తిరుగుపయనమయ్యారు. భారత ప్రధాని మోదీని అద్భుతమైన నాయకత్వం ఉన్న వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఈ క్రమంలో భారత్‌కు మోదీ లాంటి నాయకుడు ఉండటం గర్వ కారణమని తెలిపారు. చాలా ఏళ్లుగా మోదీ తనకు గొప్ప స్నేహితుడన్న ట్రంప్.. ఆయనను కలవడం గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. భారత్‌తో మా స్నేహబంధం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. త్వరలో భారత్‌తో ఒక భారీ వాణిజ్య ఒప్పందం జరగనుందని, భారత్, అమెరికా కలిసి పనిచేస్తే, ప్రపంచం ఒక గొప్ప శక్తిగా మారుతుందని వెల్లడిరచారు ట్రంప్. ఈ సందర్భంగా ట్రంప్ ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగించడానికి తన కృషి కొనసాగిస్తున్నట్లు తెలిపారు. తాను శాంతి కోసం పనిచేస్తున్నానని, గత పాలకుల కారణంగా అమెరికా పాలన గాడి తప్పిందన్నారు. ఇప్పుడు అమెరికాను తిరిగి గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నానని ట్రంప్ అన్నారు.

# సుంకాలపై వెనక్కి తగ్గేది లేదు

వాషింగ్టన్: సుంకాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఇది దేశ హితం కోసం తీసుకున్న నిర్ణయమని అన్నారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా.. పరస్పర పన్నుల విషయంలో తగ్గేదేలే అని సున్నితంగా తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో భాగంగా శ్వేతసౌధంలో ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఇరువురు నేతలు సంయుక్త విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రెసిప్రోకల్ టారిఫ్‌ల గురించి వచ్చిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను సమర్థించుకొన్నారు. 'ప్రస్తుతం మేము రెసిప్రోకల్ నేషన్ అంటే ఎదుటి దేశం ఎలా స్పందిస్తే.. అలానే ప్రతిస్పందించే దేశం..అన అన్నారు. భారత్ లేదా మరే దేశమైనా సరే.. మాపై తక్కువ పన్నులు విధిస్తే.. మేము కూడా అలానే టారిఫ్‌లు వేస్తాము. భారత్ మాపై ఎంత శాతం పన్ను విధిస్తే.. మేమూ అంతే ఛార్జి చేస్తాము. వారి సుంకాలు ఎంత ఎక్కువన్నది ఇక మా సమస్య కాదు. నా తొలివిడత పాలనలో అధిక టారిఫ్‌లపై చర్చించాము. కానీ, ఎలాంటి రాయితీలు పొందలేకపోయాం. అందుకే మేము తేలికైన మార్గాన్ని ఎంచుకొన్నాం. వారెంత విధిస్తే.. మేము అంతే ఛార్జి చేస్తాం. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య అని అన్నారు. మాకు ఐరోపా అత్యంత సమస్యాత్మకం. ఎవరూ కనీవినీ ఎరుగని స్థాయిలో మాపై పన్నులు విధిస్తున్నారు. వారు చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నారు. ఆ చర్యలతో మేము ఏమాత్రం సంతృప్తిగా లేము. ఇక చైనా విషయం మరింత భయంకరం. నేను అధికారంలోకి రాక ముందు కనీసం 10శాతం కూడా పన్ను విధించేవారు కాదు. నేను తొలిసారి పగ్గాలు చేపట్టినప్పుడు వారి నుంచి వందల బిలియన్ డాలర్లు పన్నుల రూపంలో వసూలు చేశాం. మేము సరిగ్గా ఎలా చేయాలో అలానే చేశాము' అని ట్రంప్ వివరించారు. మోదీ-ట్రంప్ పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్ల దాటించే లక్ష్యంతో మిషన్-500ను ప్రకటించారు. ఇక మోదీ పర్యటన రోజే పరస్పర టారిఫ్‌ల విషయాన్ని ట్రంప్ ముందుగానే తెరపైకి తెచ్చి బలమైన సంకేతాలు పంపారు. 'మూడు అద్భుతమైన వారాలు. ఇప్పటి వరకు అత్యుత్తమైనవి కావచ్చు. కానీ, 'నేడు మాత్రం అత్యంత ముఖ్యమైంది. రెసిప్రోకల్ టారిఫ్స్' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలను పోస్టు చేశారు. మోదీతో భేటీకి కొద్ది గంటల ముందే.. అన్ని దేశాలపై పరస్పర సుంకాలను అమలు చేస్తూ.. ఫైల్‌పై సంతకం చేశారు.

# ఆదాయ.. ఉపాధి వనరుగా పర్యాటకం



ఆ దిశగా దృష్టిసారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. భద్రాచలం, సలేశ్వరం, రామప్ప వంటి ఆలయాలు, మల్లెల తీర్థం, బొగత జలపాతాలు, బౌద్ధ స్తూపాలు, జైన ఆలయాలు ఇలా ప్రతి ఒక్క పర్యాటక ప్రదేశంలో వసతులు మెరుగుపర్చడంతో పాటు సరైన ప్రచారం కల్పించాలని సీఎం అధికారులకు సూచించారు. భువనగిరి కోట రోప్ వే పనులపైనా సీఎం ఆరా తీశారు. భూ సేకరణలో కొంత జాప్యం జరిగిందని... ఇప్పుడు భూ సేకరణ పూర్తయినందున త్వరలో టెండర్లు పిలుస్తామని అధికారులకు సీఎంకు తెలియజేశారు. సాధ్యమైనంత త్వరగా భువనగిరి కోట రోప్ వే పనులకు టెండర్లు పిలవడంతో పాటు కోటపై ఉన్న చారిత్రక కట్టడాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పర్యాటక శాఖ పాలసీకి తుది రూపు ఇచ్చే సమయంలో అటవీ, ఐటీ, విద్యుత్, టీజీ ఐఐసీ, వైద్య, క్రీడల శాఖలతో సమన్వయం చేసుకోవాలని, ఒక శాఖ విధానాలు మరో శాఖ విధానాలకు ఆటంకంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. అడ్వెంచర్ స్పోర్ట్స్‌కు పర్యాటక శాఖలో ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం అన్నారు. వైద్య అవసరాలకు విదేశాల నుంచి వచ్చే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పర్యాటకుల్లా వచ్చి పోయేలా అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. పర్యాటక శాఖకు బడ్జెట్ కేటాయింపులు పెరిగేలా చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమీక్షలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం సంయుక్త కార్యదర్శి సంగీత సత్యనారాయణ, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కుల గణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్ష శిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కుల గణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్తుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలు కొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడిరచారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కుల గణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోదీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

# మస్తాన్ సాయి విచారణలో విస్తుపోయే నిజాలు

### నేటితో ముగియనున్న ముస్తాన్ సాయి కస్టడీ - డ్రగ్స్ సరఫరాపై పోలీసుల విస్తృత ఆరా

**హైదరాబాద్, (నినాదం):** జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు రెండో రోజు శుక్రవారం విచారించారు. నగ్న వీడియోల కేసులో మస్తాన్ సాయిపై లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు మస్తాన్ సాయిపై సైబర్ నేరం, లైంగిక దాడి, బ్లాక్ మెయిలింగ్ కేసులు పెట్టారు. నగ్న వీడియోలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను లావణ్య నార్సింగి పోలీసులకు ఇచ్చింది. మరో వైపు మస్తాన్ సాయి ఇంట్లో డ్రగ్స్ పార్టీలు జరిగిన నేపథ్యంలో ఆ డ్రగ్స్ ఎక్కడ నుండి వచ్చాయి.. ఎవరు సప్లై చేశారు.. తదితర అంశాలపై పోలీసులు ఫోకస్ పెట్టి దర్యాప్తు చేస్తున్నారు. కాగా శనివారంతో మస్తాన్ సాయి పోలీస్ కస్టడీ ముగియనుంది. కాగా మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు గురువారం కస్టడీకి తీసుకున్నారు. సైబర్ క్రైం, లైంగిక దాడి, బ్లాక్‌మెయిలింగ్ వంటి కేసులో మస్తాన్ సాయిని పోలీసులు ఈనెల 3న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు మస్తాన్ సాయికి చెందిన హార్డ్ డిస్క్‌ను ఓపెన్ చేసి, అందులో వివరాలు సేకరించనున్నారు.

**IN THE COURT OF HON'BLE PRL. SENIOR CIVIL JUDGE: R.R. DISTRICT: AT LB NAGAR**
**O.S.NO. 57 OF 2025**

Between:
Nadadur Srinivasan & others ......Plaintiffs
The Tahasildar & another ....Defendants

TO
All Concern
Defendant No.2

NOTICE

Take notice that the Plaintiffs filed the above Suit against you and Defendant No.1 to declare them as legal heirs of deceased Nadadhur Ranga Swamy to succeed his Suit Schedule Property bearing Plot No.39, H. No. 3-2- 285, in Survey Nos.5/1, 6, 7 and 8 admeasuring 316 sq. Yards, situated at SBH Employees Cooperative Housing Society, Bahadurguda Village, LB Nagar Municipality, Saroornagar Mandal, R.R. District, bounded by:

NORTH Plot No.40
SOUTH: 30 feet wide road
EAST 30 feet wide road
WEST: Plot No.38

before the above Honourable Court and the same is posted to 10/03/2025 for your appearance. Make it convenient to appear on 10/03/2025 at 10.30 AM before the above Hon'ble Court either in person or through Advocate, otherwise, the matter will be decided in your absence.

**By order of the Hon'ble Court**

**K. NAGARJUNA RAO**
**K. BHUPATHI RAO**
Advocates
11-14-304, Sirinagar,
L.B. Nagar, Hyderabad

COUNSEL FOR PLAINTIFFS

**IN THE COURT OF THE HON'BLE VADDL DISTRICT JUDGE,RANGA REDDY DISTRICT, AT:L.B. NAGAR**
**OS.No.962 OF 2015**

**Between:**
S. Sripal Reddy & Others .....**Plaintiffs**
And
Smt. Afreen Fathima & Others .... **Defendants**

To,
1] Mr. Kaleem Raza,S/o. Ali Raza, Aged about 50 years, Occ: Private Service, R/o. H.No. 5-6-180, Aghapura, Abids, Hyderabad-500001 Also at, H.No. 9-4-131/57, Akbar bagh, Tolichowki, Hyderabad- 500008
2] Mohammed Manzoor Ali S/o. Mohammed Mahmood Ali Aged about 44years,Occ: DoctorR/o. H.no.5-6-107, Aghapura, Hyderabad-500001.

The Plaintiffs herein has filed a suit O.S.No. 962 of 2015 on the file of Hon'ble V Additional District and Session Judge R.R. District: At L.B.Nagar against you seeking Declaration and Recovery of possession of the suit schedule property. The said suit is posted on 21.02.2025 for your appearance. Youare therefore required to appear in person or through a duly appointed advocatebefore the Hon'ble VAdditional District and Session Judge R.R. District: At L.B.Nagar on 21.02.2025 at 10:30 A.M. failing which the Hon'ble court shall proceed to decide thematter based on the material available on record.

**//ISSUED UNDER ORDER OF THE COURT//**

M. NARSIMHA REDDY
Advocate
M/s Ganu& Co.,Advocates
# 201-202, 3-5-874/A,
Vipanchi Estate, Hyderguda,
Hyderabad 500 029

Date: 02.2025

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.**

O.S. No. 549 of 2025

Between:

Smt. Seema Tabassum& ORS .... Plaintiffs

And
1. The Tahsildar/ Mandal Revenue Officer Saidabad
2. All concerned

.... Defendants

To,
All Concern

Please take notice that the plaintiffs have filed suit for declaration to declare the only legal status of Late Late Mir Masood Ali in O.S.No.549 of 2025 and the same is posted to 13-03-2025 at 10.30 A.M. for appearance and objections. Incase anybody having any claims in the above suit, they may approach the above mentioned Hon'ble Court with their claim. Otherwise the matter will be decided in ex-parte

**(BY ORDER OF THE COURT)**

M/s Hironmoy Debnath.
(Advocates and Associates)
Office at H.No.21-7-767,
Ghansi Bazaar,Highcourt,
Hyderabad - 02 T.S.
Email: hironmoydebnath717@gmail.com.,
Cell No:9398308202,
9700245271

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT AT L.B.NAGAR**
S.O.P.NO. 2 OF 2025

**BETWEEN**
Palgunoth Vidya Charan Lal & others ......Petitioners.

And
State Bank of India & another ......Respondents

To
All concerns

Please take notice that the above named Petitioners have filed the above S.O.P seeking succession certificate in their favour declaring them as successors and surviving legal heris of late Palgunoth Raju and P. Amrutha Bai.

The above case is posted on **28-02-2025, at 10-30** a.m any one has any objection, or interest, or claim, appear before the above mentioned Hon'ble Court either personal or through advocate, otherwise, the Hon'ble court may pass appropriate orders.

**// By order of Court //**

M/s K. Anthony Reddy
M. Ramesh Reddy,
K. Pruthi Raj Reddy
Shafeek Baskula
Advocates.

# బర్డ్‌ఫ్లూ ఎఫెక్ట్

**హైదరాబాద్, (నినాదం):**

బర్డ్ ఫ్లూ వైరస్ వ్యాపిస్తోండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది. ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. నాణ్యతగా లేని చికెన్ అమ్మకాలు చేస్తున్న వ్యాపారులపై కొరడా ఝులిపించారు.. పలుమార్లు హెచ్చరించినప్పటికీ వ్యాపారుల ధోరణి మారకపోవడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. రసూల్‌పురలోని అన్నానగర్‌లో చికెన్ షాపుల్లో అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పలు చికెన్ షాపుల్లో కుళ్లిన చికెన్ భారీగా బయటపడిరది. సుమారుగా 500 క్వింటాలకు పైగా కుళ్లిన చికెన్‌ను అధికారులు సీజ్ చేశారు. కుళ్లిన చికెన్ భారీగా బయటపడటం చూసి షాకుకు గురయ్యారు. ఇది వివిధ సెంటర్లకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కనుక్కొన్నారు. వైన్ షాపులు, బార్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు తక్కువ ధరలకు అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. మూడు నెలల పాటు కెమికల్స్ కలిపి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచుతున్నట్లు వెల్లడిరచారు. చికెన్ పాడవకుండా ప్రమాదకరమైన ఫార్మలిన్ కలుపుతున్నట్లు నిర్ధారించారు. బర్డ్ ఫ్లూ వైరస్ కంటే ప్రమాదకరమైన కెమికల్స్ కలుస్తున్నాయంటూ అధికారులు గుర్తించారు. గతంలో ఇదే షాపుల్లో భారీగా కుళ్లిన చికెన్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారులు పట్టికున్నారు. చికెన్ షాపుల లైసెన్సు రద్దు చేశారు. వ్యాపారులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు కేసు నమోదు చేశారు. కుళ్లిన చికెన్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారులు హెచ్చరించారు. బర్డ్ ఫ్లూ వైరస్ సహజంగా జంతువులు, పక్షుల నుంచి మనుషులకు సోకుతుంది. అధికంగా కోళ్ల నుంచి వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి బర్డ్ ఫ్లూ బారినపడ్డ జంతువులు, పక్షులకు దగ్గరగా ఎక్కువసేపు ఉన్నా కూడా బర్డ్ ఫ్లూ వస్తుంది. ఈ వ్యాధి సోకిన కోళ్లను తిన్నా మనుషులకు వ్యాపించే అవకాశాలున్నాయి. చికెన్‌ను బాగా శుభ్రం చేసి ఉడికించడం ద్వారా అందులోని వైరస్ చనిపోతుంది. ఉడికీ ఉడకని చికెన్ తినడం వల్ల ఇది మనుషులకు వ్యాపించే ప్రమాదం ఉంది. అందుకే ప్రస్తుతం బర్డ్ ఫ్లూ వ్యాప్తి ఎక్కువగా ఉండటంతో చికెన్ తినకపోవడమే మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

**సంగారెడ్డి, (నినాదం):**

గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్‌యార్డు ఏర్పాటును ఉపసహంరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తీరుపై హరీష్ రావు మండి పడ్డారు. జీహెచ్ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శుక్రవారం గుమ్మడిదలలో గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ.. సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నదని మండి పడ్డారు. పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపూర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపామని చెప్పుకొచ్చారు. వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారని..రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదన్నారు. గుమ్మడిదల రైతులు అందరికీ ఆదర్శమని.. బంగారం వంటి పంటలు పండిస్తారని తెలిపారు. తక్షణమే దంపు యార్డు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల బూములు గుంజుకున్నారని..న్యాల్కల్‌లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు.

# బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్



## జనాభాకు తగ్గట్లుగా వస్తూత్పత్తి ఏదీ ?!

సంపాదకీయం

**ద్రవ్యోల్బణం అరికట్టడానికి...**దిగుమతులపై సుంకాలు తగ్గేలా చేయడానికి ముందుగా మన విదేశాంగ విధానం సమీక్షించుకోవాలి. దేశంలో వస్తూత్పత్తి పెరిగేలా చేసుకోవడంలో మనం చైనా నుంచి నేర్చుకోవాలి. వియత్నాం,క్యూబా, కొరియా లాంటి దేశాలు కూడా ప్రపంచంతో పోటీపడగలిగేలా వస్తూత్పత్తిలో ముందుకు సాగుతున్నాయి. ఇప్పటికీ మనం ఎలక్ట్రానిక్ గూడ్స్ విషయంలో ప్రపంచ దేశాలపైనే ఆధారపడి ఉన్నాం. గూగుల్ సిఇవో, మైక్రోసాఫ్ట్ సిఇవోలు మనవారే ఉన్నా..ఈ రంగంలో మనం అంతగా రాణించడం లేదు. దేశీయంగా మన ఉత్పత్తులను పెంచుకుని మనం సుంకాలు విధించే స్థితిలో ఉంటే..అవి ప్రపంచ దేశాలకు అవసరమైతే మన డిమాండ్ పెరుగుతుంది. మేకిన్ ఇండియా, ఓకల్ ఫర్ లోకల్ వంటి నినాదాలు క్షేత్రస్థాయికి వెళ్లడం లేదు. దేశంలో మానవనరులు విపరీతంగా ఉన్నాయి. జనాభా 140 కోట్లు దాటి చైనాను మించి పోయాం. చైనా లాగా వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మనం ముందుకు పోవాలి. అందుకు అనుగుణంగా నిర్ణయాలు, ప్రోత్సాహకాలు అసవరం. మనదగ్గర పండే పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు, ఎగుమతులు చేసుకునేలా సరళీకరణ విధానాలు రావాలి. అప్పుడే బియ్యం, మిర్చి, పత్తి వంటివి ఎగుమతి కాగలవు. అలా మన వస్తువులకు సుంకాలను మనమే విధించగలం. ఇప్పుడు అమెరికా సుంకాలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మనకు అవసరమున్న వస్తువులనే దిగుమతి చేసుకుంటే సుంకాల బాధతో పాటు, విదేశీమారకం బాధ తప్పుతుంది. కానీ దేశంలో ఇన్నేళ్లయినా ఈ విషయంలో మనం స్పష్టతతో లేమా అన్న అనుమానం కలుగుతోంది. అందుకే విదేశాలు ముఖ్యంగా అమెరికా లాంటి దేశాలు తీసుకునే నిర్ణయాలతో మన ఆర్థిక వ్యవస్థ, మార్కెట్లు ఒడిదుడుకులకు గురవుతున్నాం. చైనాలో అలాంటి పరిస్థితి మాత్రం కానరావడం లేదు. అందుకే అమెరికా అధ్యక్షుడిగా గెలిచిన డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో మన దేశంలోని సామాన్యులందరిపై ప్రభావం పడుతున్నది. సుంకాలు పెంచుతామని హెచ్చరించారు. ఇటీవల ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాలతో డాలర్ క్రమంగాబలపడుతున్నది.అదే క్రమంలో మన రూపాయి మరింత బలహీన పడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియా నుంచి వేల కోట్లను యూఎస్‌కు తరలించుకుపోతుండడంతో మన స్టాక్‌మార్కెట్లు కుదేలవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్రమంగా పతనమై.. మనం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువుల రేట్లు పెరుగు తున్నాయి. దీంతో విదేశీ మరకాల నిల్వలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా చమురు ధరలు పెరగడం వల్ల నిత్యావసరాల రేట్లు పైకి ఎగబాకుతున్నాయి. ఇలాంటి గందరగోళ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లు గోల్డ్ వైపు చూస్తుండడంతో వాటి రేట్లు సైతం అనూహ్యంగా అందనంతగా పెరుగుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే త్వరలోనే డాలర్‌తో రూపాయి మారకం విలువ రూ.100కు, గోల్డ్‌రేట్‌రూ.లక్షకు చేరుతుందని.. దీని వల్ల మనదేశంలోని సామాన్యులపై మరింత భారం తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే బంగారం ధరలు చుక్కలు చూపుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రోజురోజుకూ పతనమవుతున్నది. ఇటీవలి కాలంలో వేగంగా పడిపోతున్న రూపాయి మారకం విలువ ఫిబ్రవరి 5న 87.38 ఆల్ టైమ్ కనిష్టానికి చేరింది.

గతేడాది నవంబర్6న అమెరికా ఎన్నికల్లో ట్రంప్‌విజయం సాధించడంతో డాలర్ బలపడ్తూ వస్తున్నది. ఇది రూపాయి విలువపై ప్రభావం చూపుతున్నది. నవంబర్ 5న డాలర్‌తో పోలిస్తే రూ.84.16 గా ఉన్న రూపాయి విలువ క్రమంగా తగ్గుతూ డిసెంబర్19న 85 మార్క్ చేరింది. ట్రంప్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు స్వీకరించాక దూకుడుగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో కేవలం నెలన్నర వ్యవధిలో డాలర్‌విలువ 2 రూపాయల మేర పెరిగింది. ఇటీవల ట్రంప్.. కెనడా, మెక్సికో దేశాల వస్తువులపై 25 శాతం, చైనా వస్తువులపై 10 శాతం దిగుమతి సుంకం విధించారు. దీంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు నెల కొని డాలర్ బలపడుతుండగా, డాలర్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉన్న ఆసియా కరె న్సీలు పతనం అవుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా అమెరికా ఆర్థి క వ్యవస్థ రాణిస్తుండడం, అక్కడ బాండ్లపై మంచి రిటర్న్స్ వస్తుండటంతో మన దగ్గర విదేశీ పెట్టుబడులు వెనక్కి వెళ్తున్నాయి. మన స్టాక్ మార్కెట్లో విదేశీ ఇన్వెస్టర్లు జనవరి నుంచి ఇప్పటివరకు రూ.68,441 కోట్లకు పైగా వెనక్కి పట్టుకు పోయారు. దీని వల్ల స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్ల మేర ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోతోంది. డాలర్లకు డిమాండ్ పెరిగి, రూపాయి బలహీనపడుతోంది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు దారుణంగా పెరిగిపోతున్నాయి. దీంతో దిగుమతులు ఖరీదవుతున్నాయి. మరోపక్క ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయా లు, లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి, ఉద్యోగాల్లో కోత, సరకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. అటు విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల మొత్తం పెరిగి తల్లిదండ్రులు తల పట్టుకుంటున్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, ప్రజల కొనుగోలు శక్తి క్షీణించడంతో ముమ్మందు నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయనే భయాందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో దేశీయంగా మానవవనులను ఉపయోగించుకోవాలి. ఏదో ఒకపనిద్వారా ప్రపంచానికి అవసరమైన వస్తువుల ఉత్పత్తిపై దృష్టి సారించాలి. దీంతో నిరు ద్యోగం నిర్మూలించడంతో పాటు, వస్తూత్పత్తి పెరిగి, అంతర్జాతీయ మార్కెట్‌లో నిలదొక్కుకోగలం.

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

బంజారాలు సంత్ సేవాలాల్ మహారాజ్‌ను ఆరాధ్య దైవంగా పూజిస్తారు.. పూర్తిగా శాఖాహారి ఐన ఆయన మనుష్యులందరూ ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలని బోధించారు. బంజారాల జీవితాల్లో సుఖ సంతోషాలు నింపేందుకు కృషి చేశారు. ఆయనకు నేటి యువ తరం ఆదర్శంగా తీసుకోవాలి. సద్గురు సేవాలాల్ జయంతి ఉత్సవాలను తెలంగాణ సర్కారు గత నాలుగేండ్లుగా ఘనంగా నిర్వహిస్తు వస్తోంది. ఈ ఏడు కూడా అన్ని జిల్లాల్లో 15న అధికారికంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. తమ పండుగలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపై లంబాడాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**నియోజకవర్గానికి రూ.2కోట్లు..**

సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్ల మొత్తాన్ని విడుదల చేయాలని నిర్ణయించింది. 2025 ఫిబ్రవరి మూడవ వారంలో (15 నుండి 21 వరకు) రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో అధికార పరిధిలోని ప్రతి నియోజకవర్గంలోని లంబాడీ జనాభాకు అనుగుణంగా జరగనున్న లంబాడీ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలకు రూ. 2కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకల కమిటీలను ఏర్పాటు చేసి, మార్గదర్శకాల ప్రకారం వేడుకలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.

**అసలు సేవాలాల్' ఎవరు...**

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుత్తకొండ కోట, రామ చంద్ర కోటకు మధ్యలో వాడేశ్వర తండా ఉంటుంది. తండాలో నివసించిన రామావత్ భీమానాయక్, ధర్మణీబాయి దంపతులకు సంపద ఉన్నప్పటికీ సంతానం లేదు. దీంతో వారి కుల దైవాలైన 'సాత్‌భవాని' (సప్త మాత్రులు తోల్జా, కాంకాళి, హింగ్లా, మంత్రాళ్, ధోలంగర్, మేరమ్మ) లను సంతానం కోసం పూజించారు. వారి భక్తికి మెచ్చిన దేవతలు వారి కోరికను తీర్చారు. 1739 ఫిబ్రవరి 15 న వారికి సేవాలాల్ జన్మించారు. అయితే సప్త మాత్రుకలో ఒకరైన మేరమ్మ పుట్టిన బిడ్డ 12వ ఏటా తనకు 'భగత్' (భక్తుడు) గా మారాలనే షరతు విధించింది. దీనికి రామానాయక్ అంగీకరించాడు. సేవాలాల్ మొదటి సంతానంగా, ఆ తర్వాత మరో ముగ్గురు (హపా, బద్దు, పూరా) కుమారులు జన్మించారు. భీమానాయక్ బ్రిటిష్ సైన్యంలో బిడారుగా (సరుకులను పశువుల ద్వారా రవాణా చేయడం) పని చేసేవాడు. ఈ క్రమంలో కుటుంబం పలు ప్రాంతాలకు సైన్యంతో పాటు వెళ్లేది. బళ్లారి గుత్తి (ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉంది) సిరిసాగర్ (సిర్సికోడి) నిమగావ్ (నిజామాబాద్), సూర్‌ఖండ్ (ఒడిశా), హైదరాబాద్ తదితర రాజ్యాలు తిరిగారు. చివరకు మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ ప్రాంతం చేరేనాటికి సేవాలాల్‌కు 12 ఏళ్లు నిండిన తర్వాత అనేక సమస్యలను ఎదుర్కొని లంబాడీలకు ఆరాధ్యదైవంగా మారారు.



**భక్తుడిగా మారాలని కోరిన మేరమ్మ...**

ఇచ్చిన మాట ప్రకారం సేవాలాల్‌ను మేరమ్మ దేవతకు ఇచ్చేందుకు తల్లిదండ్రులు ఇష్టపడ లేదు. ఒక రోజు మేరమ్మ ప్రత్యక్షమై భీమానాయక్ షరతును గుర్తు చేస్తుంది. సేవాలాల్‌ను నువ్వే ఒప్పించాలని భీమానాయక్ మేరమ్మను కోరాడు. సేవాలాల్ మిత్రులతో కలిసి పశువులు కాసేవాడు. ఒకరోజు మేరమ్మ సేవాలాల్ కలలో కనబడి భక్తుడిగా మారాలని కోరింది. శాఖాహారి అయిన సేవాలాల్ 'నీకు నైవేద్యంగా రక్తతర్పణం ఇవ్వలేను. కేవలం భక్తితో మాత్రమే పూజి స్తాను కాబట్టి నీకు భక్తుడిగా మారడం కష్టం అని సెలవిస్తాడు. ఇందుకు ఆగ్రహించిన మేరమ్మ సేవాలాల్ కుటుంబానికి చెందిన 3,751 పశువులను నాశనం చేసి అతడి తమ్ముడు పురాను చంపేస్తుంది. కనీసం తిండి కూడా దొరకని స్థితికి సేవాలాల్ చేరుకున్న సమయంలో మరోసారి మేరమ్మ దర్శనమిచ్చి భక్తుడిగా రమ్మంటుంది. అందుకు సేవాలాల్ శాఖాహరిగానే భక్తుడిగా ఉంటానని చెప్పడంతో అంగీకరించిన తరువాత సేవాలాల్ తమ్ముడిని పునరుజ్జీవింప చేసి సంపదను తిరిగి ఇప్పించింది. కాలక్రమేణా సేవాలాల్ లంబాడాల్లో మంచి పేరు సంపాదిస్తాడు. ఆయన శక్తియుక్తుల గురించి కథలు కథలుగా చెప్పుకుంటారు. అతడి అతీంద్రియ శక్తుల వల్ల మేరమ్మను మరిచి సేవలాల్‌ను కొలువడం ప్రారంబిస్తారు.

**పెండ్లికి ఒప్పుకోని సేవాలాల్...**

సేవాలాల్ అతీంద్రియ శక్తులకు ఆగ్రహించిన మేరమ్మ సేవాలాల్ బ్రహ్మచర్యం త్యజించేలా, అశక్తున్ని చేయాలనుకుని చివరకు తననే పెళ్లాడమని కోరుతుంది. అందుకు సేవాలాల్ ఎవరిని పెళ్లి చేసుకోనని, లంబాడి యువతులకు పెద్దన్నగా భావిస్తున్నారని సెలవిస్తాడు. విషయాన్నిమహాదేవుడి (శివుడు) వద్ద తేల్చుకుందామని ఇద్దరు వెళ్లారు. మహాదేవుడు సేవాలాల్‌ను విడిచిపెట్టమని మేరమ్మకు చెప్పాడు. అయితే స్వర్గానికి వెళ్లి ముందు సేవాలాల్ వేప శయనంపై పడుకుని మూడు రోజుల పాటు తన శరీరాన్ని ఎవరూ తాకొద్దని సోదరులకు చెప్పాడు. ఈ క్రమంలో మేరమ్మ ముసలి స్త్రీగా మారువేశంలో వచ్చి సేవాలాల్ మరణించాడని అతడి తల్లికి చెప్పింది. ఆమె వెంటనే సేవాలాల్ శరీరంపై పడి ఏడ్వడంతో 1806 ఏప్రిల్ 12న మహారాష్ట్రలోని పౌరాగడ్లో తుదిశ్వాస విడిచినట్లు ఆధారాల ద్వారా తెలుస్తోంది.

- సంస్కృతి సంప్రదాయాలకు పెద్దపీట
- రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలకు సర్కార్ శ్రీకారం
- నాలుగేండ్లుగా ఘనంగా వేడుకలు
- నేడు సేవాలాల్ మహారాజ్ జయంతి

అప్పటి నుంచి మహారాష్ట్రలోని పౌరాగడ్ గుత్తిలో సేవాలాల్ దేవాలయం నిత్యం సందర్శకులతో కళకళలాడుతున్నాయి.

**సేవాలాల్ జయంతి రోజున...**

రాష్ట్ర వ్యాప్తంగా సంత్ సేవాలాల్ జయంతిని లంబాడీలు సంస్కృతి సంప్రదాయల ప్రకారం ఘనంగా నిర్వహిస్తారు. జయంతి రోజు సేవాలాల్ మహారాజ్ కు కడావో (బెల్లంతో చేసిన ప్రసాదం) మేరామాయాడికి మేకపోతు బలి ఇచ్చి (సోళాయి) వండి దేవుళ్లకు సమర్పిస్తారు. అనంతరం ప్రసాదం, సొళాయిని తోటి లంబాడాలకు పంచిపెడతారు. భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించిన అనంతరం భక్తులతో పాటు తండా వాసులకు అన్నదానం చేస్తారు. వేడుకల్లో భాగంగా మహిళలు, పురుషులు లంబాడా నృత్యాలు చేస్తారు,ఆ రోజంతా ఆటలు ఆడుతూ ఉత్సాహంగా గడుపుతారు.

**జయంతిని ఘనంగా నిర్వహిస్తాం...**

**- జాటోత్ పర్తినాయక్, తండా పెద్ద పెగడపల్లి**



సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ప్రతి ఏటా తండాల్లో ఘనంగా నర్వహిస్తున్నాం. భక్తి శ్రద్ధలతో మొక్కులు సమర్పిస్తాం. జయంతి రోజు తండా వాసులకు అన్నదానం చేస్తాం. వేడుకల్లో భాగంగా మహిళలు, పురుషులు లంబాడా నృత్యాలు చేస్తాం. ఆ రోజంతా ఆటలు ఆడుతూ ఉత్సాహంగా గడుపుతాం.

**ప్రేమ, దయ, కరుణ గల భక్తుడు సేవాలాల్...**

**- అజ్మీరా మంగునాయక్, నాయకుడు బోర్లగూడెం**



బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ పూర్తిగా శాఖాహారి. ఆయన మనుష్యులందరూ ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలని బోధించారు. బంజారాల జీవితాల్లో సుఖ సంతోషాలు నింపేందుకు కృషి చేశారు. ఆయనకు నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన జయంతిని తండాల్లో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నాం.

# ఇసుక అక్రమాలపై ఫోకస్

దీంతో జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, ప్రభుత్వ భవనాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకూ ఇసుక కొరత తప్పలేదు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇండ్లు కట్టుకోవడానికి ఇసుక అందుబాటులో లేక తిప్పలు పడ్డారు. ఇదే అదనుగా ట్రాక్టర్‌కు రూ.6,500, టిప్పర్‌కు రూ.60 వేల చొప్పున ఇసుక మాఫియా వసూలు చేయడంతో నిర్మాణం రంగం కుదేలైంది.డిరడి పరివాహక పరిసర ప్రాంత గ్రామాల్లో పగలు రాత్రి అంటూ తేడా ఉండదు. దుందుభి నది పరివాహక గ్రామాల్లో జేసీబీలను వాగుల్లోకి దింపి ఇసుకను తోడేస్తున్న మాఫియా, ఇసుకను జిల్లా సరిహద్దులు దాటించి హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఇక ఇసుక తరలిస్తున్న గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. పార్టీలు, గ్రూపుల వారీగా ఇసుకను తరలించేందుకు పోటీ పడుతున్నాయి. అధికారుల చర్యలతో పరివాహక ప్రాంత గ్రామాల్లో ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్ల నుంచి విముక్తి దొరుకుతుందని ఆయా ప్రాంత రైతులు అంటున్నారు. డిరడి వాగు మాఫియాకు అడ్డాగా మారింది. మిడ్జిల్, తాడూరు, తిమ్మాజీపేట, తెల్కపల్లి, వంగూరు, కల్వకుర్తి, ఉప్పునుంతల మండలాల నుంచి అడ్డగోలుగా ఇసుక తరలిస్తున్నా మైనింగ్, పోలీస్, రెవెన్యూ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. కొల్లాపూర్, పెద్ద కొత్తపల్లి మండలాల్లోని చిన్నా చితక వాగులను వదలని ఇసుక మాఫియా పొలిటికల్? సపోర్ట్?తో వాగులను తోడేస్తున్నా పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇసుక దందాకు అడ్డుకట్ట పడుతుందని భావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం నేలచూపులు చూస్తున్న విషయ విదితమే. దీనికితోడు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇష్టారాజ్యంగా ఇసుక తోడేస్తుండటం, అధికారులు, కాంట్రాక్టర్లు వారితో మిలాఖతై ఇసుక దోపిడీకి తెరలేపడం ఆదాయంపై తీవ్రంగా ప్రభావం చూపిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా టీజీఎండీసీ ఆదాయం గణనీయంగా పడిపోయింది. పరిస్థితి ఇలాగే ఉంటే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులే మళ్లీ పునరావృతమయ్యే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఇసుక ఆదాయాన్ని రూ.832 కోట్లకు పెంచాలని టీజీఎండీసీ ల క్ష్యంగా పెట్టుకున్నది. ఇసుక రీచ్‌ల వద్ద మూ డు షిఫ్టుల్లో పనిచేసే విధంగా ప్రణాళికలు రూ పొందించింది. అయితే, కంచె చేను మేసిన చందంగా మైనింగ్, రవాణా, విజిలెన్స్ విభాగం అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ లక్ష్యాన్ని అందుకుంటుందా అన్నది చూడాలి.

డిరడి వాగులో ఇసుకను తోడే ప్రాంతాలను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఇసుక తోడేందుకు వాడే హిటాచీ, జేసీబీలు, రవాణకు వాడే ట్రాక్టర్లు, టిప్పర్లను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు. ఇసుకతో పాటు మైనింగ్ దందాకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు. ఇసుక దందాను అడ్డుకునేందుకు డీఎస్పీ నేతృత్వంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేశారు. మైనింగ్ శాఖ గుర్తించిన రీచ్ ల నుంచి సాండ్‌ట్యాక్సీ ద్వారా ఇసుక వినియోగానికి అనుమతులు ఇవ్వనున్నారు. అధికారికంగా గుర్తించిన ఇసుక రీచ్‌ల వద్ద మైనింగ్, రెవెన్యూ, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు. బుక్ చేసిన ట్రాక్టర్లకు కూలీలతో ఇసుక తవ్వకునేలా నిబంధనలు విధించారు.రు. ఇసుక తవ్వకాలకు సాయంత్రం 5 వరకు సమయం కేటాయించి, బుక్ చేసుకున్న వారు రీచ్‌ల వద్ద కూపన్లను ఇస్తే ఇసుక తరలించడానికి అనుమతిస్తారు.

# అందరి చూపు బీసీల వైపే

ఇందులో అన్ని పార్టీలది బిసి దారి కావడం గుర్తించాలి. దీంతో రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అన్ని పార్టీలు ప్రధానంగా బీసీ, వర్గీకరణ అంశాలపై దృష్టి పెడుతున్నాయి. రాష్ట్రమంతా కులగణన చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పులతడకగా మారిందని బిజెపి, బిఆర్‌ఎస్‌లు విమర్శిస్తున్నాయి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ఆయన మొత్తం బిసి గళాన్ని ఎత్తుకున్నారు. బీసీ నేతలు ఆర్. కృష్ణయ్య.. ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తీన్మార్ మల్లన్న కూడా బీసీ జపం చేస్తున్నారు. బీసీ ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా ఎత్తుగడలు వేస్తున్నారు. బీసీల విషయంలో వీరిని ఆయా పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు నడిపిస్తున్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తున్నది. ఎమ్మెల్సీ కవిత బిసి నినాదంతో రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఎలుగెత్తుతున్నారు. అందుకే స్థానిక ఎన్నికల్లో 'బీసీ' అంశమే ప్రధాన ఎజెండాగా ముందుకెళ్లేందుకు పార్టీలన్నీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. బీసీల అంశాన్ని కాంగ్రెస్ తనకు అనుకూలంగా మలుచుకుంటే .. బీఆర్‌ఎస్ మాత్రం అదే అస్త్రాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రయోగి స్తున్నది. కుల గణన పక్రియ కాంగ్రెస్‌కు ప్రతికూలంగా చేసేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నది. కులగణన అంశంపై బీజేపీ పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నది. పార్టీ బలోపేతంతోపాటు రాష్ట్రంలో తమ పార్టీ పాగా వేసేలా వ్యూహాత్మక ఎత్తుగడ వేస్తున్నది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తానని ఇప్పటికే ప్రకటించగా.. ఇక రాష్ట్ర అధ్యక్ష పదవిని సైతం బీసీకే ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. గతంలో బీజేపీ స్టేట్ చీఫ్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్ని నియమించిన విషయాన్ని గుర్తు చేస్తున్నది. త్వరలో ప్రకటించబోయే స్టేట్ చీఫ్ కూడా బీసీ వ్యక్తే అనే సంకేతాలు ఇచ్చింది. కుల గణనపై చర్చలో భాగంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కూడా బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆరోపించారు. దీంతో బీసీల నుంచి మద్దతు లభిస్తుందని ఆ పార్టీ భావిస్తున్నది. పార్టీ లైన్‌కు భిన్నంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ అంశాన్ని ఎత్తుకున్నారు. ఏడాది క్రితమే యునైటెడ్ పూలే ఫ్రంట్ ఏర్పాటు చేసి బీసీ సంఘాలను ఏకం చేసే ప్రయత్నం చేశారు. తరచూ వారితో సమావేశమవుతూ కాంగ్రెస్ 42శాతం హామీపై ఒత్తిడి తేవాలని దిశానిర్దేశర చేశారు. బీసీ సంఘాలతో పలుమార్లు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సైతం ప్రభుత్వం వెల్లడిరచిన కుల గణన గణాంకాలను తప్పుల తడక అని విమర్శించారు. ఇటీవల హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో బీసీలతో కలిసి భారీ బహిరంగ సభ కూడా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కులగణన సర్వే వివరాలు వెల్లడిరచడంతో రానున్న స్థానిక ఎన్నికల్లో ఈ అంశం ప్రధానాస్త్రంగా మారింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా కులగణన చేయలేదని, ఇచ్చిన మాటప్రకారం తాము చేసి చూపించామని ప్రజల్లోకి వెళ్లేందుకు కాంగ్రెస్ పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నది. సర్వేలో పాల్గొనని వారి కోసం 28 వరకు మరో అవకాశం ఇచ్చామని, దీనిని ఉపయోగించుకోవాలని బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ అంటున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం సర్వే చేసిందని చెబుతున్నారు. ఇక బీఆర్‌ఎస్ పార్టీ.. కులగణన సర్వే తీరుపై విమర్శలు చేస్తున్నది. కులగణన సర్వే సరిగా చేయలేదని, బీసీ జనాభా లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని ప్రభుత్వాన్ని ఎండగడుతున్నది. ఇది బీసీ వ్యతిరేక సర్కార్ అంటూ ప్రజల్లోకి వెళ్లేందుకు బీసీ నేతలను సమాయత్తం చేస్తున్నది.

# పెళ్లిళ్లపై బంగారం ధరల ప్రభావం

## రోజురోజుకూ పెరుగుదలతో ఆందోళన- ధరలను అందుకోలేక పోతున్న సామాన్యులు

అసలే మాఘమాసం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో మార్చి 26 దాకా లక్షలాది పెళ్లిళ్లు జరగనున్నాయి. దీంతో పెరిగిన బంగారం రేట్లను చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. క్రమంగా బంగారం ధరలు పెరుగుతూ హడలెత్తిస్తున్నాయి. పుస్తెలు చేయించడాని కే మూర్ఛ వచ్చేంతగా ధరలు పెరుగుతున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర దాదాపు 80వేలకు చేరువలో ఉంది. వెండి ధర కిలోపై రూ.వెయ్యి పెరిగి రూ. లక్షా7వేలుగా నమోదైంది. ఎన్నడూ లేని విధంగా రూ.86 వేలు దాటిన బంగారం ధరలను చూసి అందరూ షాక్ కు గురవుతున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో జనవరి 1న 24 క్యారెట్ల బంగారం రూ.78వేలు, 22 క్యారెట్ల బంగారం రూ.71,500 పలికింది. నెల వ్యవధిలోనే బంగారం ధర రూ.8వేలకు పైగా పెరగడం గమనార్హం. అమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడ్తున్నది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో తమ పెట్టుబడులను ఉపసంహరిం చుకుంటుండడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఫలితంగా దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడ్తుండడం వల్లే గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. ముమ్మందు 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష దాటడం ఖాయమని అంచనా వేస్తున్నారు. పెళ్లిళ్ల సమయంలో బంగారం రేట్లు అనూహ్యంగా పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. నిజానికి జనవరి 30న మాఘమాసం ప్రారంభమైంది. ఫిబ్రవరి 2 నుంచి మార్చి 26 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది పెళ్లిళ్లు, గృహప్రవేశాలు జరగనున్నాయి. తెలుగిండ్లలో బంగారం లేకుండా పెళ్లిళ్లు జరగవంటే అతిశయోక్తి కాదు. ఆయా కుటుంబాలు తాహతును బట్టి పెళ్లి కూతుర్లకు, ఆడపడుచులకు తులాల కొద్దీ బంగారు ఆభరణాలు కొనడం ఆనవాయితీ. కానీ పెరిగిన బంగారం ధరలతో వధువుల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. అలాగే పట్టుచీరలు, ఆహార పదార్థాలతో పాటు అన్ని వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు

**సంగారెడ్డి, (నినాదం):**

తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్‌ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు. మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్‌ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజైల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వ లేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియలో నామినేషన్ల ఉపసంహారణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరుగనున్నది.

# నేడు సంత్ సేవాలాల్ జయంతి

- **గిరిజనుల ఆరాధ్యంగా వెలుగొందిన మహానుభావుడు**



**అనంతపురం, ఫిబ్రవరి14 (నినాదం న్యూస్)** : భారతగడ్డపై పలు సందర్భాల్లో కారణ జన్మలు అనేకులు జన్మించారు. అలాంటి వారిలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఒకరు. సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా నిలిచాడు. 1739 ఫిబ్రవరి 15న అనంతపూర్ జిల్లా రాంజీనాయక్ తండాలో భీమా నాయక్, ధర్మిణి భాయి దంపతులకు జన్మించాడు. చిన్నతనం నుంచే ఆయనలో సేవాగుణం ఉండేది. ఆవులు కాయడానికి వెళ్ళేటప్పుడు తల్లి కట్టియిచ్చిన సద్దిని తాను తినకుండా ఆకలితో ఉన్నవాళ్లకు పెట్టేసేవాడు. తాను బంకమట్టితో రొట్టెలు చేసుకొని తినేవాడు. ఈ వింత ప్రవర్తన తల్లిదండ్రులకు, తండాలోని జనాలకు ఆశ్చర్యం కలిగించేది. జాతర్ల సమయంలో జంతుబలిని ఒప్పుకునేవాడు కాదు. 'ఒకవేళ అమ్మవారికి బలి ఇష్టమైతే నేనే బలై పోతాను' అని సేవాలాల్ అమ్మవారి కాళ్ల దగ్గర తన తలను ఉంచుతాడు. 'నా రక్తాన్ని నైవేద్యంగా స్వీకరించి బంజారాలకు వరాలు ఇవ్వమ'ని ప్రార్థిస్తాడు. అమ్మవారు కరుణిస్తుంది. 'నిజమైన భక్తుడు సమాజానికి సేవకుడు. అతని నాయకత్వంలో ప్రయాణించండి' అని జగదాంబ ఆశీర్వదిస్తుంది. అప్పటి నుంచి జగదాంబ మాతనే తన గురువుగా స్వీకరించాడు. ఆయన లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చాడు. 10 కోట్ల లంబాడా ప్రజలు ఎక్కడైనా ఒకే రకంగా నేడు మాట్లాడుకోగలుగుతున్నారంటే అది ఆచన చలవే అని చెప్పక తప్పదు. స్థిర నివాసం లేకున్నా తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజారాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారు. 'సాతీ భవానీ పూజా విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయనే దార్శనికుడు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజారాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురయ్యింది. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచిమార్గంలో నడిపించడానికి సేవాలాల్ అవతరించారు. ఆయన బోధనల ద్వారా బంజారాజాతి నడుచుకుంది. సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. వీరిలో 'పెరిఫర్' ఒకటి. ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి. అహింస మహా పాపమని, మద్యం , ధూమపానం శాపమని హితవు పలికాడు. ఒకప్పుడు హైదరాబాదులో మశూచి వ్యాధి ప్రబలింది. సంత్ సేవాలాల్ మహారాజ్ ఉన్న బంజారా హిల్స్ ప్రాంతానికి మాత్రం ఆ వ్యాధి సోకలేదు. ఆయన మహిమను గుర్తించిన రాజు.. సేవాలాల్ ఆశీస్సులతో ఆ వ్యాధిని నిర్మూలించాడని చరిత్ర తెలుపుతోంది. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్. మనిషి మనీషిగా ఎలా ఎదగాలో నేర్పినవాడు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలి. మహారాష్ట్రలోని పౌరాగఢ్ లో తుది శ్వాస విడిచారు. ఆయన జయంతి, వర్ధంతులను ఏటా అక్కడ ఘనంగా నిర్వహిస్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోంది. లంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారు. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా తెలుస్తుంది.

# పెళ్లిళ్లపై బంగారం ధరల ప్రభావం

- **రోజురోజుకూ పెరుగుదలతో ఆందోళన**
- **ధరలను అందుకోలేక పోతున్న సామాన్యులు**

**విజయవాడ, ఫిబ్రవరి14 (నినాదం న్యూస్)** : అసలే మాఘమాసం కావడంతో తెలుగు రాష్ట్రాల్లో మార్చి 26 దాకా లక్షలాది పెళ్లిళ్లు జరగనున్నాయి. దీంతో పెరిగిన బంగారం రేట్లను చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు లబోదిబోమంటున్నారు. క్రమంగా బంగారం ధరలు పెరుగుతూ హడలెత్తిస్తున్నాయి. పుస్తెలు చేయించడాని కే మూర్ఛ వచ్చేంతగా ధరలు పెరుగుతున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర దాదాపు 80వేలకు చేరువలో ఉంది. వెండి ధర కిలోపై రూ.వెయ్యి పెరిగి రూ. లక్షా7వేలుగా నమోదైంది. ఎన్నడూ లేని విధంగా రూ.86 వేలు దాటిన బంగారం ధరలను చూసి అందరూ షాక్ కు గురవుతున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో జనవరి 1న 24 క్యారెట్ల బంగారం రూ.78వేలు, 22 క్యారెట్ల బంగారం రూ.71,500 పలికింది. నెల వ్యవధిలోనే బంగారం ధర రూ.8వేలకు పైగా పెరగడం గమనార్హం. అమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడ్తున్నది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో తమ పెట్టుబడులను ఉపసంహరిం చుకుంటుండడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఫలితంగా దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడ్తుండడం వల్లే గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయని నిపుణులు చెప్తున్నారు. మున్ముందు 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష దాటడం ఖాయమని అంచనా వేస్తున్నారు. పెళ్లిళ్ల సమయంలో బంగారం రేట్లు అనూహ్యంగా పెరగడంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. నిజానికి జనవరి 30న మాఘమాసం ప్రారంభమైంది. ఫిబ్రవరి 2 నుంచి మార్చి 26 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది పెళ్లిళ్లు, గృహప్రవేశాలు జరగనున్నాయి. తెలుగిండ్లలో బంగారం లేకుండా పెళ్లిళ్లు జరగవంటే అతిశయోక్తి కాదు. ఆయా కుటుంబాలు తాహతును బట్టి పెళ్లి కూతుర్లకు, ఆడపడుచులకు తులాల కొద్దీ బంగారు ఆభరణాలు కొనడం ఆనవాయితీ. కానీ పెరిగిన బంగారం ధరలతో వధువుల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. అలాగే పట్టుచీరలు, ఆహార పదార్థాలతో పాటు అన్ని వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

# మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఊరట

- **షరతులతో కూడిన బెయిల్ మంజూరు**

**హైదరాబాద్,ఫిబ్రవరి14 (నినాదం న్యూస్)** : సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది నాంపల్లి సెషన్స్ కోర్టు. లక్ష రూపాలతో పాటు రెండు పూచికత్తులు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ కేసులో సాక్షులను ప్రభావితం చేయవద్దని ఆదేశించింది. ఈ కేసులో ఇప్పటికే ఏఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు, టాస్క్‌ఫోర్స్ మాజీ డీజీపీ రాధాకిషన్ రావు బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్ట్ అయిన ప్రణీత్ రావు దాదాపు 11 నెలల పాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్ మంజూరు చేయాల్సిందిగా నాంపల్లి కోర్టును ఆశ్రయించారు ఏ2 నిందితుడు ప్రణీత్‌రావు. ఈ పిటిషన్‌పై పలు మార్లు విచారణ జరిపిన న్యాయస్థానం ఎట్టకేలకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈనెల 11న ప్రణీత్ రావు తరపున న్యాయవాది ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. అయితే ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి గైర్హాజరు కావడంతో పీపీ వాదనల కోసం విచారణను ఈరోజుకు వాయిదా వేస్తూ జడ్జీ రమాకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే గత విచారణలో భాగంగా ఈ కేసులో అరెస్ట్ అయిన వారందరూ బెయిల్‌పై విడుదలయ్యారని.. ప్రణీత్ రావు ఒక్కరే జైలులో ఉన్నట్లు కోర్టుకు తెలిపారు. ఇదే కేసులో ఉన్న భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావుకు జగన్ 31న మధ్యం తర బెయిల్ మంజూరు చేసిందని చెప్పారు. అలాగే ఏఎస్పీ తిరుపతన్నకు కూడా సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రణీత్ రావుకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో ఈరోజు సాయంత్రం లేదా రేపు ఉదయం ప్రణీత్ రావు బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**వేదవాగ్ సిస్టమ్స్ లిమిటెడ్**

1-89/జి/113 ఎస్ఆర్, 3వ అంతస్తు, పార్క్ వ్యూ, గఫూర్ నగర్, మాదాపూర్, హైదరాబాద్ -500081
CIN: L72200TG1998PLC29240, ఫోన్: 70324 95959, ఇమెయిల్: info@vedavaag.com

31.12.2024 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు కొరకు ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాల నమూనా — రూ. లక్షలలో

| వివరములు | స్వతంత్ర | | | | | | ఏకీకృత | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | త్రైమాసికపు ముగింపు | | | తొమ్మిది నెలల ముగింపు | | సం॥ర ముగింపు | త్రైమాసికపు ముగింపు | | | తొమ్మిది నెలల ముగింపు | | సం॥ర ముగింపు |
| | 31.12.2024 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 31.12.2023 (ఆడిట్‌కానివి) | 31.12.2024 (ఆడిట్‌కానివి) | 31.12.2023 (ఆడిట్‌కానివి) | 31.03.2024 (ఆడిట్‌అయినవి) | 31.12.2024 (ఆడిట్‌కానివి) | 30.09.2024 (ఆడిట్‌కానివి) | 31.12.2023 (ఆడిట్‌కానివి) | 31.12.2024 (ఆడిట్‌కానివి) | 31.12.2023 (ఆడిట్‌కానివి) | 31.03.2024 (ఆడిట్‌అయినవి) |
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 1,921.56 | 1,874.59 | 1,483.37 | 5,498.15 | 4,469.99 | 6,163.22 | 2,948.64 | 2,503.79 | 1,584.52 | 7,681.80 | 6,374.37 | 8,679.15 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు ముందు) | 274.58 | 253.83 | 130.39 | 767.30 | 518.96 | 811.13 | 426.41 | 366.60 | 144.20 | 1,062.61 | 740.34 | 989.70 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం పన్నుకు పూర్వము, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 274.58 | 253.83 | 130.39 | 767.30 | 518.96 | 811.13 | 426.41 | 366.60 | 144.20 | 1,062.61 | 740.34 | 989.70 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం పన్ను తరువాత, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 201.41 | 191.04 | 101.21 | 570.45 | 389.35 | 603.84 | 315.35 | 273.68 | 110.64 | 792.19 | 570.35 | 788.99 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) | 2,292.50 | 2,292.50 | 2,292.50 | 2,292.50 | 2,292.50 | 2,292.50 | 2,292.50 | 2,292.50 | 2,292.50 | 2,292.50 | 2,292.50 | 2,292.50 |
| ఇతర ఈక్విటీ | | | | | | 9,893.05 | | | | | | 11,056.20 |
| ఒక వాటాకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) 1. బేసిక్ రూ. | 0.88 | 0.83 | 0.44 | 2.49 | 1.70 | 2.63 | 1.38 | 1.19 | 0.48 | 3.46 | 2.49 | 3.44 |
| 2. డైల్యూటెడ్ రూ. | 0.88 | 0.83 | 0.44 | 2.49 | 1.70 | 2.63 | 1.38 | 1.19 | 0.48 | 3.46 | 2.49 | 3.44 |

**గమనికలు:**
ఎ) సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద పైన తెలిపిన ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయడమైనది. ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.bseindia.com, www.vedavaag.com వద్ద కూడా లభించును.
బి) కంపెనీ యొక్క పైన తెలిపిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14/02/2025న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశములో ఆమోదించబడినవి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2025

డైరెక్టర్ల బోర్డు ద్వారా మరియు తరఫున
సం/- జె. మురళి కృష్ణ,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00016054

# స్వచ్ఛాంధ్ర మనందరి కార్యక్రమం

**అమరావతి ఫిబ్రవరి14 (నినాదం న్యూస్)** : స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. లక్ష్యాలు పెట్టుకోవడమే కాదని... వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు... అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా... ఈ నెలలో సోర్స్ రీ సోర్స్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకున్నారు. మన మూలాలు - మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. జీవన ప్రమాణాలు పెంచడం, పర్యాటకరంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశిరచే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలని సిఎం అన్నారు. ఇళ్లతో పాటు... బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్ లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో... ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని... పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థి నుంచి నాయకుల వరకు బాధ్యత తీసుకోలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత, ఆహ్లాదకర వాతారవణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశ్రుభ్రంగా ఉంచడంలో బాధ్యత లేకుండా వ్యవహరించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసి, చెట్లు నరికి వేసి, అంతా క్లీన్ గా ఉండాలి, పచ్చదనం ఉండాలి అని స్లోగన్స్ ఇస్తే కుదరదని అన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చని సీఎం సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలి అన్నారు. గాలిలో నాణ్యతను పరిశీలించి సమస్య ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పెరుగుతున్న సమయంలోనే గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి శాఖల అధికారులు ఫోకస్ పెట్టాలని సూచించారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో భాగంగా పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రోగ్రస్ ను సీఎంకు వివరించారు. మొత్తం 14 ఇండికేటర్స్ లో పెట్టుకున్న లక్ష్యాలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్స్, డోర్ టు డోర్ కలక్షన్, సాలిడ్ వేస్ట్ సెగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యునిటీ సోక్ పిట్స్, క్లీన్ విలేజ్, ఒడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ వంటి అంశాల్లో ఆయా జిల్లాల్లో ప్రగతిపై సిఎంకు వివరించారు. ఈ 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాకు ర్యాంకులు ఇచ్చారు. పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో డోర్ టు డోర్ కలెక్షన్ కు 15 పాయింట్లు, సోర్స్ సెగ్రిగేషన్ కు 35 పాయింట్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు, లెగసీ వేస్ట్ క్లియరెన్స్ కు 10 పాయింట్లు, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు ఇచ్చారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 15 పాయింట్లు, పబ్లిక్ టాయిలెట్స్ కు 10 పాయింట్లు, కమ్యునిటీ సోక్ పిట్స్ కు 10 పాయింట్లు, 100 శాతం డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ కు 10 పాయింట్లు, ఓడిఎఫ్ ప్లస్ మోడల్ కు 20 పాయింట్లు చొప్పున ఇచ్చారు. ఇలా మొత్తం 200 పాయింట్ల ఆధారంగా జిల్లాల ప్రోగ్రస్ పై ర్యాంకులు ఇచ్చారు.మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా :మొత్తం 200 పాయింట్లకు గాను 129 పాయింట్లతో ఎన్టీఆర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 127 పాయింట్లతో విశాఖ రెండో స్థానంలో, 125తో ఈస్ట్ గోదావరి 3వ స్థానం, 122తో అనంతపురం జిల్లా 4వ స్థానం, 120 పాయింట్లతో అన్నమయ్య 5వ స్థానం, శ్రీకాకుళం 6వ స్థానంలో ఉన్నాయి. 118 పాయింట్లతో కడప 7వ స్థానం, 117 పాయింట్లతో గుంటూరు 8వ స్థానం, 115 పాయింట్లతో బాపట్ల 9వ స్థానం, 115 పాయింట్లతో నెల్లూరు 10వ స్థానం, 115 పాయింట్లతో వెస్ట్ గోదావరి 11వ స్థానం, 113 పాయింట్లతో అనకాపల్లి 12వ స్థానం, 111 పాయింట్లతో తిరుపతి 13వ స్థానంలో, 109 పాయింట్లతో కాకినాడ 14వ స్థానంలో ఉన్నాయి. 108 పాయింట్లతో ఏలూరు 15వ స్థానం, 108 పాయింట్లతో కృష్ణ 16వ స్థానం, 105 పాయింట్లతో కోనసీమ 17వ స్థానం, 105 పాయింట్లతో మన్యం పాడేరు 18వ స్థానం, 105 పాయింట్లతో సత్యసాయి 19వ స్థానం, 103 పాయింట్లతో పల్నాడు 20వ స్థానం, 99 పాయింట్లతో కర్నూలు 21వ స్థానం, 99 పాయింట్లతో ప్రకాశం 22వ స్థానం, 94 పాయింట్లతో నంద్యాల 23వ స్థానం, 93 పాయింట్లతో విజయనగరం 24వ స్థానం, 88 పాయింట్లతో చిత్తూరు 25వ స్థానం, 81 పాయింట్లతో అల్లూరి సీతారామరాజు 26వ స్థానంలో ఉన్నాయి.

# మస్తాన్ సాయి విచారణలో విస్తుపోయే నిజాలు

- **నేటితో ముగియనున్న మస్తాన్ సాయి కస్టడీ**
- **డ్రగ్స్ సరఫరాపై పోలీసుల విస్తృత ఆరా**

**హైదరాబాద్,ఫిబ్రవరి14 (నినాదం న్యూస్)** : జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు రెండో రోజు శుక్రవారం విచారించారు. నగ్న వీడియోల కేసులో మస్తాన్ సాయిపై లావణ్య ఫిర్యాదు మేరకు పోలీసులు మస్తాన్ సాయిపై సైబర్ నేరం, లైంగిక దాడి, బ్లాక్ మెయిలింగ్ కేసులు పెట్టారు. నగ్న వీడియోలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను లావణ్య నార్సింగి పోలీసులకు ఇచ్చింది. ఆ హార్డ్ డిస్క్‌లో 300లకు పైగా నగ్న వీడియోలు ఉన్నాయనీ లావణ్య పిర్యాదు చేసింది. ఈ క్రమంలో హార్డ్ డిస్క్, నగ్న వీడియోలపై మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు విచారించనున్నారు. మరో వైపు మస్తాన్ సాయి ఇంట్లో డ్రగ్స్ పార్టీలు జరిగిన నేపథ్యంలో ఆ డ్రగ్స్ ఎక్కడ నుండి వచ్చాయి.. ఎవరు సప్లై చేశారు.. తదితర అంశాలపై పోలీసులు ఫోకస్ పెట్టి దర్యాప్తు చేస్తున్నారు. కాగా శనివారంతో మస్తాన్ సాయి పోలీస్ కస్టడీ ముగియనుంది. కాగా మస్తాన్ సాయిని నార్సింగి పోలీసులు గురువారం కస్టడీకి తీసుకున్నారు. సైబర్ క్రైం, లైంగిక దాడి, బ్లాక్‌మెయిలింగ్ వంటి కేసులో మస్తాన్ సాయిని పోలీసులు ఈనెల 3న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు మస్తాన్ సాయికి చెందిన హార్డ్ డిస్క్‌ను ఓపెన్ చేసి, అందులో వివరాలు సేకరించనున్నారు. హార్డ్ డిస్క్‌లో ఏముంది. లావణ్య చెప్పినట్లు అశ్లీల రికార్డింగులు ఉన్నాయా.. మొత్తం ఎన్ని వీడియోలు ఉన్నాయి.. అన్న విషయంపై పోలీసులు ఆరా తీయనున్నారు. అయితే మస్తాన్ సాయి పోలీసులతో సానుకూలంగానే ఉన్నట్లు, అన్ని వివరాలను వెల్లడించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. విచారణ అనం తరం నివేదికను కోర్టుకు సమర్పిస్తామని నార్సింగ్ పోలీసులు తెలిపారు. పోలీసులు మస్తాన్ సాయిని కస్టడీలోకి తీసుకున్న తర్వాత లావణ్య కోకాపేట్‌లోని తన నివాసంలో కొంత మంది మీడియా ప్రతినిధులతో మీడియా సమావేశం నిర్వహించారు. పోలీసుల విచారణలో చాలా విషయాలు వెలుగు చూస్తాయన్నారు. ఆ తర్వాత ఆయా విషయాలపై తాను కోర్టుకు వెళ్లి తేల్చుకుంటానని చెప్పారు. రాజ్ తరుణ్ కుటుంబానికి ఆమె ఈ సందర్భంగా క్షమాపణ తెలిపారు. తాను ఇంకోసారి. మీడియా ముందుకు రానని. ఏ విషయమైనా కోర్టులో తేల్చుకుంటానని చెప్పారు. సెప్టెంబర్‌లో డీఐతో ఓ కేసు విషయం మాట్లాడాలని.. అయితే, ఈ డీఐ అంశంలో తన అనుమతిలేకుండా చాలామంది వీడియోలు, వాయిస్ రికార్డులు ప్రచారం చేస్తున్నారని ఆమె అన్నారు.

## పార్టీ మారిన వారు ఇప్పుడు బాధపడుతున్నారు

**- తలసాని శ్రీనివాస్‌యాదవ్**

**హైదరాబాద్, ఫిబ్రవరి14 (నినాదం న్యూస్)** : బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరిన వారి పరిస్థితి దారుణంగా ఉందని, వారు ఎందుకు మారామని ఇప్పుడు బాధపడుతున్నారని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అప్పటి పరిస్థితులను బట్టి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారారని చెప్పారు. ప్రస్తుతం బీఆర్ఎస్ కేడర్ చాలా హుషారుగా ఉందని చెప్పుకొచ్చారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కులగణన సర్వే చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. కుట్ర పూరితంగా కులగణన సర్వే చేశారని ఆరోపించారు. హైదరాబాద్‌తో సహా.. గ్రామాల్లో కూడా సర్వే సక్రమంగా జరుగలేదని చెప్పుకొచ్చారు. 60లక్షల మంది ఎక్కడకు పోయారో రేవంత్ ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన లెక్కలు చూస్తే కూడా...మిగితా వాళ్లు ఎక్కడకు పోయారనేది క్లారిటీ లేదని అన్నారు. కులగణనపై చట్టం చేయాలని డిమాండ్ చేశారు. తీర్మానం చేసి కేంద్రానికి పంపితే లాభం లేదని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఫైనాన్స్ కమిషన్ నుంచి కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇస్తుందని తెలిపారు. 57శాతం బీసీ జనాభా ఉంటుందని.. ముస్లింల లెక్క తేలకుండా హడావుడిగా స్థానిక సంస్థల ఎన్నికలకు పోవద్దని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలని.. కానీ తమ మీద పడి ఏడవడం ఏంటి..? అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

## రెండేళ్లుగా ఫామ్‌హౌస్ నిత్యం కోడి పందేలు

**- కేసును వేగంగా దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**హైదరాబాద్, ఫిబ్రవరి14 (నినాదం న్యూస్)** : గత రెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో నిత్యం కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రెండు సంవత్సరాల్లో ఈ పందాల ద్వారా కోట్ల రూపాయలు చేతులు మారినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. తాజాగా నిర్వహించిన కోడిపందాల సమాచారం తెలుసుకొని పోలీసులు దాడి చేశారు. పోలీసుల రాకతో అక్కడి నుంచి పలువురు జూదరులు పారి పోయారు. పారిపోయిన వారిలో పోచంపల్లి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు జ్ఞానదేవ్ రెడ్డి ఉన్నట్లు సమాచారం. జ్ఞానదేవ్ రెడ్డితో పాటు మరి కొంతమంది ప్రముఖులు పారిపోయారు. సుమారు రూ.40 లక్షల నగదును వారు పారిపోతూ ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. జ్ఞానదేవరెడ్డితో పాటు మిగతా వారి కోసం పోలీసులు వెతుకుతున్నారు. కాగా, కోడిపందాల కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి మొయినాబాద్ పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. కోడి పందాలు జరిగిన ఫాంహౌస్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి చెందినదిగా పోలీసులు నోటీసుల్లో తెలిపారు. మొయినాబాద్ తోల్కట్ట గ్రామం సర్వే నెంబర్ 165/లో ఈ ఫార్మ్ హౌస్ ఉందని పోలీసులు గుర్తించారు. నాలుగు రోజుల్లో ఆధారాలతో తమ ముందు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరు కావాలని నోటీసుల్లో పోలీసులు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ కేసులో పోచంపల్లిని నిందితుడిగా మొయినాబాద్ పోలీసులు నమోదు చేశారు. సెక్షన్ 3 అండ్ 4 గేమింగ్ యాక్ట్ కింద్ కేసు నమోదైంది. సెక్షన్ 11 యానిమల్ యాక్ట్ కింద మరో కేసును పోలీసులు నమోదు చేశారు. ఫార్మ్ హౌస్‌లో బెట్టింగ్స్ చేస్తూ పందాలు ఆడిస్తున్నట్లు మొయినాబాద్ పోలీసులు గుర్తించారు. శ్రీనివాస్ రెడ్డి ఫార్మ్‌హౌస్‌ను సబ్ లీజుకు భూపతి రాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ తీసుకున్నారు. ఫార్మ్‌హౌస్‌లో భారీ సెటప్‌తో కోడి పందాలను గబ్బర్ నిర్వహించాడు. అయితే కోడిపందాలకు సంబంధించి మరి కొంతమందిని విచారించే అవకాశాలు ఉన్నాయి.

# ప్రజల రవాణాపర సమస్యలకు పరిష్కారం చూపాలి

- **నూతనంగా నియమితులైన (నాన్ ఆఫీసియల్) సభ్యులకు అభినందనలు**
- **రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కల్పించాలి**
- **నాన్ ఆఫీసియల్ సభ్యుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్,ఫిబ్రవరి14 (నినాదం న్యూస్)** : నూతనంగా నియమితులైన (నాన్ ఆఫీసియల్) సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సమాచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 24 మందికి సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా మీ వద్దకే నియామక పత్రాలు వచ్చాయని సభ్యులతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కొత్తగా నియామకైమైన సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ వివరించారు. రవాణా శాఖ విధులు మోటారు వాహనాల చట్టం రిజిస్ట్రేషన్ ,పన్ను వసూలు , లైసెన్స్ ,ఫిట్నెస్ , తనిఖీలు ,రోడ్ సేఫ్టీ ,పొల్యూషన్ కంట్రోల్ , మీ సేవా యాప్ (టియాప్), ఆర్టీఏ ఎం వాలెట్ , నవంబర్ 16 నుండి అమలు చేస్తున్న ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీ ,వెహికిల్ స్క్రాప్ పాలసీ నుండిగా మార్పు ,ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్స్ , వాహనాల ట్రాకింగ్ పరికరాలు , ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ , తెలంగాణ ఏర్పడిన తరువాత మొదటిసారి రవాణా శాఖకు లోగో ఏర్పాటు ,రోడ్డు భద్రత రవాణా శాఖ మొదటి ప్రాధానత్య తదితర అంశాలను నాన్ అఫిసియో సభ్యులకు వివరించారు. గతంలో రోడ్ సేఫ్టీ వీక్ ఉండేదని దానిని నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలులో భాగంగా నెల రోజుల పాటు ప్రతి జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ మీద మీ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ,రవాణా శాఖ అధికారి సభ్య కార్యదర్శి గా మెంబెర్స్ సభ్యులుగా ఉంటారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సబ్యులు నిత్యం ప్రజలతో మమేకమవుతూ రోడ్డు భద్రత లో భాగంగా ప్రయాణికుల ప్రయోజనం చేకూర్చడానికి ప్రమాదాలు తగ్గించడానికి రోడ్డు భద్రత చొరవలు ప్రజా రవాణా సేవలను మెరుగుపరచడం కోసం పని చేయాలి. పర్యావరణ అనుకూల రవాణా ప్రోత్సహించడం సుస్థిర రవాణా పద్ధతులు పర్యావరణ సమస్యల పై తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. మంత్రి మాట్లాడుతూ రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని ,8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్ ,స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు. వారానికి రెండు స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పై అవగాహన కల్పించాలని సూచించారు. రవాణా శాఖ అధికారులతో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మొదట హాస్పిటల్ కి తీసుకెళ్లిన వారికి ఇచ్చే 5 వేల పారితోషి కం వారికి అందేవిధంగా చొరవ తీసుకోవాలి. మీరు మంచి పేరు తెచ్చుకోవాలి సంస్థ కు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జెటిసి లు శివ లింగయ్య , చంద్రశేఖర్ గౌడ్, మెంబెర్స్ పాల్గొన్నారు.

# ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత..

**• గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం, ఫిబ్రవరి14(నినాదం న్యూస్):** ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనుకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సిన సహకారం అందిస్తామని అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎల్.ఈ.ఏ.పి) స్కిల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ.. మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకొని పైకి ఎదగాలని అన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో, అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రైనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సేర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లింగమంతుల జాతరకు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలి

**• మేకల మల్లిబాబు యాదవ్**



**ఖమ్మం, ఫిబ్రవరి14( నినాదం న్యూస్):** రాష్ట్రంలో మేడారం జాతర తర్వాత అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల దురాజ్ పల్లి గ్రామంలో జరుగు గొల్లగట్టు లింగమంతుల జాతర ను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి రెండు రోజుల ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన మండల యాదవ సంఘం సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు జాల శ్రీను యాదవ్ జక్కుల బ్రహ్మయ్య సత్తి చిట్టిబాబు కేత బోయిన రాంబాబు మేకల అశోక్ , చిన్న పోయిన సత్యం చిన్నబోయిన కృష్ణ కానబోయిన బిక్షం, కానబోయిన వెంకట రాములు అల్లిక బక్కయ్య, సత్తి వీరబాబు మంద నాగేశ్వరరావు చింతల వెంకయ్య ఎర్రగడ్డ రామచంద్రయ్య మేకల మహేష్,లాల్ కృష్ణ మలాదివెంకన్న మల్లాది లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్‌కు క్యాష్ రివార్డ్



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :** ఒడిశా నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న రూ.20లక్షల విలువైన గంజాయిని పట్టుకున్న నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీంను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కమలహాన్ రెడ్డి అభినందించి క్యాష్ రివార్డు అందజేశారు. శుక్రవారం హైదరాబాద్ లోని డైరెక్ట రేట్ కార్యాలయంలో నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్నతోపాటు టీముకు రూ.30వేల క్యాష్ రివార్డును కమలహాసన్ రెడ్డి అందజేశారు. అందులో రూ.10వేల క్యాష్ రివార్డును సీఐ స్వప్నకు, రూ.20వేల క్యాష్ రివార్డును ఎన్ ఫోర్స్ మెంట్ టీముకు అందజేశారు. ఈనెల 11న బాన్సువాడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నిజాంసాగర్ వద్ద 91 కిలోల గంజాయిని పట్టుకున్నందుకు నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ టీముకు క్యాష్ రివార్డుతోపాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఖురేషీ, నిజామాబాద్ డీసీ సోమిరెడ్డి, ఎన్ ఫోర్స్ మెంట్ టీము పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర సమీక్ష సమావేశం



**వైరా, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** వైరా మండల పరిధిలోని స్నానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఖమ్మం ఆర్ డి ఓ నరసింహరావు అధ్యక్షతన ఈ నెల 26 నుండి జరుగు మహాశివరాత్రి జాతర పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం పనులకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తో సమీక్ష సమావేశంనిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారుల కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో వైరా ఎంపీడీవో సరస్వతి డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబు ఎస్ ఐ వంశీ కృష్ణ బాగ్యరాజ్ ఈఓ హరి చంద్రశేఖర్ ఎంపీవో జ్యోత్స్నదేవి పంచాయతీ కార్యదర్శి ఆర్.భారతి ఎక్సైస్ ఆర్టీసీ ఇరిగేషన్ వైద్య అధికారులు స్థానిక నాయకులు దొడ్డ పుల్లయ్య మల్లు రామకృష్ణ నూతి వెంకటేశ్వరరావు అడుసుమిల్లి గణేష్ పొట్లపల్లి నాగేశ్వరరావు మొగునూరి సత్యనారాయణ గిరగాని శ్రీనివాసరావు తలారి నరసింహరావు సంగేపు రామకృష్ణ సుల్తాన్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మహిళ మృతి



**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :** కుంభమేళా నుంచి తిరిగి ఇంటికి వెళు న్న మహిళ గుండె పోటుతో రైలులో మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ ఎక్స్ ప్రెస్‌లో గుర్తు తెలియని మహిళ గుండె పోటుతో మృతి చెందిందని నిజామాబాద్ స్టేషన్ మాస్టర్ హరికృష్ణ గురువారం రాత్రి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై సాయిరెడ్డి సిబ్బంతో కలిసి మహిళ మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. మృతురాలి బ్యాగులో లభించిన ఆధార్ కార్డు, ఫోన్ ఆధారంగా ఆమెను కర్నాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా బస్వాకళ్యాణ్ మండలం మిర్జాపూర్ కు చెందిన అనిత (59)గా గుర్తించారు. ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# విధుల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

**• కలెక్టరేట్లో నూతన చాంబర్లను ప్రారంభించిన కలెక్టర్**



**ఖమ్మం, ఫిబ్రవరి14(నినాదం న్యూస్):** సమర్థవంతంగా విధుల నిర్వహణ చేస్తూ, నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆరు రెవిన్యూ విభాగ పర్యవేక్షకుల కోసం ఏర్పాటు చేసిన నూతన ఛాంబర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వస్తారని, వారి పట్ల చిత్తశుద్ధితో పని చేస్తూ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని, అధికారులు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని అన్నారు. ఒక దరఖాస్తు పరిష్కారం మన చేతిలో లేని పక్షంలో ఆ సమస్యకు ఎలా పరిష్కారం దొరుకుతుందో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టరేట్ లో అవసరమైన వసతులు ఒక్కొక్కటిగా కల్పించడం జరుగుతుందని అన్నారు. డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ స్టాఫ్ లోని 6 విభాగాల కోసం ఏర్పాటు చేసిన నూతన చాంబర్ లను సద్వినియోగం చేసుకుంటూ ఫైల్స్ క్లీన్ గా సెట్ అప్ చేసుకోవాలని అన్నారు. ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులను నిర్వహించాలని, అనవసరంగా ఒత్తిడికి గురవుతే మన పని తీరుపై ప్రభావం పడుతుందని, ఒత్తిడి లేకుండా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. ఎన్. అరుణ, వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వేలో మున్నూరుకాపు జనాభా తప్పుడు లెక్క




**ఖమ్మం, ఫిబ్రవరి14 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో 22 శాతం ఉన్న మున్నూరుకాపు కుల జనాభాను మూడున్నర శాతం తక్కువగా చూపించడాన్ని అ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు తప్పుబట్టారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల పైచిలుగా ఉన్న తమను సర్వేలో 14 లక్షలని తక్కువగా చూపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో 28లక్షలని,ప్రస్తుత ప్రభుత్వం 13 లక్షలని చూపించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే రీ సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సర్వేను వ్యతిరేకిస్తూ త్వరలో హైద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో 10 లక్షల జనాభతో రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే బహిరంగసభను మున్నూరుకాపులు విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలని ఈనెల 17న ఆయా జిల్లా కలెక్టరేట్ లలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, మున్నూరుకాపు ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమయ్య,పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ మారిశెట్టి వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మానుకోట సత్యనారాయణ (మాధురి మధు) తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత



**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని మైలారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఆడుకునే క్రీడా సామాగ్రి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో క్రీడా సామాగ్రి మండల విద్యాశాఖ అధికారి కొమరం శాంతారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. తదనంతరం వారు మాట్లాడుతూ... పిల్లలు క్రీడల పట్ల చాలా ఉత్సాహంగా పాల్గొని క్రీడల పట్ల ఎక్కువగా ఆసక్తి చూపి ఆటలాడాలని ఆటలు ఆడటం వల్ల మానసిక శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని క్రీడల పట్ల ఎక్కువ అభివృద్ధి కలిగి ఉండాలని ఈ క్రీడలు ఆడడం వల్ల జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో మనం ఎంపికై మన ఊరికి పాఠశాలకి జిల్లాకు మండలాలకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా ఉండాలని చదువు పట్ల ఆసక్తి కనబరిచి ఆటల పట్ల ఎక్కువ ఆసక్తి చూపించాలని అన్ని విషయాలలో భయం లేకుండా ప్రత్యేక శ్రద్ధతో విద్య నేర్చుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు మాట్లాడుతూ... చదువు క్రీడా మనకు రెండు కళ్ళు లాంటివి అని రెండిటిపట్ల మనం ఎక్కువగా ఆసక్తి చూపించాలని అన్ని విషయాలలో ముందుండాలని చదువుని కానీ ఆటలు గాని నిర్లక్ష్యంగా ఉండదని మంచి ప్రతిభతో పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.కుమార్ రాజా, అంగన్వాడి టీచర్ బాయమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు




**ఆళ్లపల్లి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని మర్కోడు ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈసం ముత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తదనంతరం ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య, పాఠశాల ఉపాధ్యాయులు టీఎస్ టిటిఎఫ్ మండల అధ్యక్షులు ఇస్లావత్ నరేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తల్లిదండ్రులు జన్మనిచ్చిన తర్వాత ఆరో సంవత్సరంలో పాఠశాలకు వచ్చి గురువుల దగ్గర మన యొక్క విజ్ఞాన కవటాలు నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థులకు ఎంతో చక్కగా విజ్ఞాన కవటాలు నేర్పుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్య బోధన అందిస్తున్నారని చదువు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుతూ విద్యార్థులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలతో ఎగ్జామ్ పాస్ కావాలని మీ పాఠశాలకు మీ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని కోరారు. 10 తరగతి విద్యార్థులకు వీడ్కోలు అందిస్తున్న 9వ తరగతి విద్యార్థులకు అభినందిస్తూ పదవ తరగతి విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదవాలంటు చక్కగా పరీక్షలకు సిద్ధం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు బాలు, మధు, సురేష్, మోహన్, లక్ష్మయ్య, మునికుమారు, ఉపేందర్, బాలకృష్ణ, సంధ్య, రజిని, చంద్రకళ, వార్డెన్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా జడ్జిపై దాడిని నిరసిస్తూ న్యాయవాదులు విధులు బహిష్కరణ



**మణుగూరు, ఫిబ్రవరి 14( నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా తొమ్మిదో మెట్రోపాలిటీ మహిళా జడ్జి పై దాడిని నిరసిస్తూ, మణుగూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయవాదులు విధులను బహిష్కరించి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మణుగూరు కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరావు మాట్లాడుతూ తీర్పురుపట్ల కక్షిదారులు వ్యవహరిస్తున్న తీరు బాధాకరమని ఆయన స్పష్టం చేశారు. కక్షిదారులు నేరస్తులు చేసిన నేరానికి నాయతీర్పులకు మధ్య వ్యత్యాసం తెలియని వ్యక్తులే న్యాయవాదులపై తిరుగుబాటు చేయడం చట్ట విరుద్ధమని అని పేర్కొన్నారు. మహిళా న్యాయధిపై దాడికి ప్రయత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని మణుగూరు బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. తీర్పులు వెల్లడించే న్యాయమూర్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని దీని పట్ల పాలకులు కూడా కఠినంగా వ్యవహరించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరావు డిమాండ్ చేశారు. కోర్టులు వెల్లడించి తీర్పులు పై గౌరవించి పైకోర్టుకు వెళ్లి న్యాయం పొందే అవకాశం ఉందని దీనిని మర్చిపోయి న్యాయవాదుల మీదనే తిరుగుబాటు చేయడం చట్ట విరుద్ధమని ఇది ఎంత మాత్రం ఉపేక్షించే విషయం కాదని ఆయన పేర్కొన్నారు. తీర్పులు వెల్లడించే న్యాయమూర్తులు ఎవరు పట్ల వివక్ష చూపరని చట్టం ధర్మం నాయం పరిధిలో తీర్పులు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడ కూడా ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా న్యాయ మూర్తుల రక్షణగా ప్రత్యేక చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులైన మెదరమెట్ల శ్రీనివాసరావు దాసరి కవిత చిత్ర సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా షేక్ షాకీర్ పాషా



**దమ్మపేట, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్):** మండలంలో ఇటీవల పలు పంచాయతీలకు సంబంధించిన నూతన గ్రామశాఖ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఈ క్రమంలో మొండివర్రె గ్రామానికి చెందిన షేక్ షాకీర్ పాషా ను కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కుంట రాజశేఖర్, కార్యదర్శిగా కాసిని నాగేంద్రం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ నూతన అధ్యక్షులను వారి క్యాంపు కార్యాలయంలో శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలి

**• సంఘ డైరీ ఆవిష్కరణలో వైద్యులు చీకటి భారవి, నున్నా నాగేశ్వరరావు పిలుపు**



**ఖమ్మం, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై,సమస్యల పరిష్కారానికై యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలనీ ప్రముఖ వైద్యులు డా,చీకటి.భారవి,రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా.నాగేశ్వరరావు లు పిలుపునిచ్చారు.స్థానిక మంచికంటి భవన్ లో డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సబ్ కమిటీల పేర్లతో ముద్రించిన 2025 డైరీనీ ఆవిష్కరించడం జరిగింది. డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల.ప్రభాకర్ అధ్యక్షతన డైరీ ఆవిష్కరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడుతూ సమాజంలో బీజేపీ,మోడీ మత విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుతుందని,అమెరికాలో తెలుగు పౌరుల పట్ల ట్రంప్ చర్యలను మోడీ, బీజేపీ ఎందుకు ఖండించడం లేదని వారు ప్రశ్నించారు. నిత్యం యువకుల సమస్యల పరిష్కారానికై డి.వై.యఫ్.ఐ పోరాడుతూనే క్యాలెండర్, డైరీలు తీయడం అభినందనీయం అన్ని వారు అన్నారు.ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై,సమస్యల పరిష్కారానికై యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలనీ వారు పిలుపునిచ్చారు.డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషిరుద్దీన్ మాట్లాడుతూ డి.వై.యఫ్.ఐ యువజనోధ్యమానికి సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# పళ్ళజాన్ రాములును ఆదర్శంగా తీసుకోవాలి

**సిపిఎం నాయకులు ఎర్ర శ్రీకాంత్, వై విక్రం**



**ఖమ్మం, ఫిబ్రవరి14(నినాదం న్యూస్):** స్థానిక స్టేషన్ రోడ్డు సిపిఎం వన్ టౌన్ మండల పార్టీ కార్యాలయంలో సీనియర్ కామ్రేడ్ పల్లా జాన్ రాములు 13 వర్ధంతి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ పల్లా జాన్ రాములు గారు ఉన్నంతకాలం సిపిఎం పార్టీ అంటిపెట్టుకొని పేద ప్రజలకి అనేక కార్యక్రమాలు ఎంతో మంది పేద ప్రజలకి ఇంటి స్థలాలు ఇచ్చిన చరిత్ర ఉంది అదేవిధంగా ప్రతి ఒక్క కుటుంబానికి ఆదర్శప్రాయంగా ఉన్నారు. రానున్న రోజుల్లో కూడా పార్టీ సభ్యులు ప్రతి ఒక్కరు కూడా జాన్ రాములు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం. జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బార్, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి నాగులు మీరా ,మహిళా సంఘం రాష్ట్ర నాయకులు బేగం, మహిళా సంఘం వన్ టౌన్ అధ్యక్ష కార్యదర్శిలు, ఫరీదా, అజిత, డివైఎఫ్ఐ వన్ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు రావులపాటి నాగరాజు , కూరపాటి శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి సుధాకర్, భాస్కర్, ఊరుకొండ సురేష్ ,పుట్టా రవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ను పేట్ బషీరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో 126 జగద్గిరిగుట్ట 126 డివిజన్ పరిధిలోని సంజయ్ పూరీ కాలనీ నూతనంగా ఏర్పడిన సంక్షేమ సంఘం సభ్యులు కలి శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంక్షేమ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘాలు వారధిగా నిలవాలని, కాలనీలో నెలకొన్న ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాలనీలో ఏర్పడే సమస్యల పరిష్కారానికి, కాలనీ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆర్ జి కె ప్రభాకర్, కాలనీ అధ్యక్షులు అరుణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శౌకత్ పాషా, సభ్యులు రాములు, అనిల్, అరవింద్, ప్రదీప్, సురేష్, రాజు, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్‌తో ముచ్చటించిన ఎమ్మెల్సీ కవిత



**మహేశ్వరం, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇంటికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెళ్లి ఆయన కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుక్రవారం హైదరాబాదులో పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అటూ వైపు వెళ్తూ కవిత కర్మన్ ఘాట్ ఉప్పల వెంకటేష్, ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ ఇంటికి వచ్చి కాసేపు ముచ్చటించారు.

## సామాజిక ఆర్థిక విద్య, ఉపాధి, కుల సర్వే ప్రజెంటేషన్‌లో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగనన ఆర్థిక విద్య ఉపాధి మరియు కుల గణనా సర్వే లో భాగంగా గాంధీభవన్ లో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులు రాష్ట్ర మంత్రి వర్గం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీ లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేషన్ చైర్మన్లు లతో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతికి తరలిరావాలి




**మహేశ్వరం, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** బంజారాల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతికి రేపు అనగా ఫిబ్రవరి 15 శనివారం రోజున ఉదయం 10 గంటలకు కడ్తాల్ మండల కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి కడ్తాల్ మండలంలోని ప్రతి గ్రామాల, తండాల నుండి గిరిజనులు పార్టీలకు అతీతంగా భారీ ఎత్తున కడ్తాల్ మండల కేంద్రానికి తరలివచ్చి సేవాలాల్ జయంతిలో పాలుపంచుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. రేపు ఉదయాన్నే ఎనిమిది గంటలకు ప్రతి గ్రామంలో తండాలలో భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించుకొని 10 గంటల లోపల మండల కేంద్రానికి తరలిరావాలని కోరారు.

## మౌలిక వసతులకు కృషి చేస్తా

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** అల్వాల్ డివిజన్లోని ప్రతి కాలనీ మౌలిక వసతులు కల్పిస్తానని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అల్వాల్ డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అల్వాల్ పోచమ్మ టెంపుల్ వద్ద రోడ్డు పనులు అధికారులతో కలిసి పర్యవేక్షించారు. స్థానికులతో కలిసి వారికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా రోడ్లు నాణ్యత పరిమాణాలతో అభివృద్ధి పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డి, అరుణ్, సాజిద్ ,భాస్కర్, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా షర్ఫుద్దీన్ ఉర్స్-ఎ-షరీఫ్ ఉత్సవాలు

- బందోబస్త్ ఏర్పాట్లపై రాచకొండ సీపీ సుదీర్ బాబు అధికారులకు సూచనలు



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి14,(నినాదం న్యూస్):** ముస్లింలు ప్రతి యేటా వారి ఇష్ట దైవం అల్లా నుండి ఆశీస్సులు పొందడం.. వారి తప్పుల నుండి మన్నింపును అర్థిస్తూ ప్రత్యేక ప్రార్థనలు జరిపే షెబే-ఎ-బరాత్ పర్వదినం రానున్న 759 వ వార్షిక బాబా షర్ఫుద్దీన్ ఉర్స్-ఎ-షరీఫ్ ఉత్సవాలను జరుగనున్నాయి. ఈ సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్ బాబు పహాడీషరీఫ్ దర్గాను సందర్శించారు. బందోబస్త్ కు సంబంధించిన ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రార్థనలు ప్రశాంతంగా జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలని కమిషనర్ అధికారులకు చెప్పారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

- ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 15 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన ఎల్ నాగలక్ష్మి, మాస్టర్ ఎండి ఫజల్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. వీరిరువురు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సహాయం కోసం ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సదరుకుటుంబానికి భరోసానిచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకంలో దరఖాస్తు చేయించి రూ.2.50 లక్షల విలువగల ఎల్. ఓ .సి. చెక్కులను మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కె. జగన్ తో కలిసి వారికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సి.ఎం.ఆర్. ఎఫ్ .సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందించి ఈ పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎందరో నిరుపేద ప్రాణాలు నిలబడ్డాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వేణు యాదవ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మహంకాళి ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం



- ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి
- చైర్మన్‌గా తెల్కల మోహన్ రెడ్డి, ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి14,( నినాదం న్యూస్):** ఉప్పల్ మహంకాళి ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు చైర్మన్, ధర్మకర్తలు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు చైర్మన్ గా తెల్కల మోహన్ రెడ్డి, ధర్మకర్తలుగా మాశెట్టి రాఘవేంద్ర కుమార్, మీనంపల్లి అండాలు గారు ,గుమ్మడెల్లి కృష్ణ గారు ,అలుగుల అనిల్ కుమార్ గారు ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప్పల్ లో ఎంతో ప్రతిష్టాత్మకమైన మహంకాళి ఆలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి ఇటీవలనే వచ్చింది. ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్టీ బోర్డు ప్రథమ కమిటీ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ Eo వీరేశం, ఇన్స్పెక్టర్ ప్రణీత్, కందికంటి అశోక్ గౌడ్, సల్ల రాజి రెడ్డి, బాకారం లక్ష్మణ్, బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి , బజారు జగన్నాథ్ గౌడ్, బిక్కుమళ్ల అంజయ్య గుప్తా, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బిక్కుమళ్ల రమేష్ గుప్తా, విపిన్ అగర్వాల్ , ఈగ శంకర్ ముదిరాజ్ , ఈగ ఆంజనేయులు, పాశికంటి నాగరాజ్, లింగంపల్లి రామకృష్ణ, శామీర్పేట్ రాకేష్ రెడ్డి ,మీనంపల్లి శ్రీశైలం, తెల్కల రవీందర్ రెడ్డి ,పూజల ప్రభాకర్, భూసం రఘునాథ్ రెడ్డి ,ఆగం రెడ్డి ,తుమ్మల దేవి రెడ్డి ,భాస్కర్ రెడ్డి , వర్కాల మదన్ గౌడ్ , సల్ల ప్రభాకర్ రెడ్డి , మీనాంపల్లి చందర్ గౌడ్ ,మీనాంపల్లి కృష్ణ గౌడ్ ,గుమిడెలి నర్సింహా, సోమ్ బాలమణి,భాస్కర్ రెడ్డి ,తుమ్మల రాజేందర్ రెడ్డి ,గుమిడెలి భాస్కర్ ,గుమిడెలి మల్లేష్ ,గుమిడెలి బులెట్ కృష్ణ ,గుమిడెలి అశోక్ ,గుమిడెలి సురేష్ ,గుమిడెలి జాంగా రామ్ ,గుమిడెలి పురుషోత్తమ్ ,పస్తం శ్రీరాములు ,తూర్పాటి జంగయ్య ,పస్తం శ్రవణ్ గుమిడెలి బాలరాజ్ ,పొట్లూరి నర్సింహా ,గుమిడెలి కిషోర్ ,ఉప్పల్ మహంకాళి బస్తి వాసులు ,ఉప్పల్ కుమ్మరి సంఘము నాయకులు ,ఉప్పల్ గౌడ సంఘము నాయకులు ,ఉప్పల్ వైశ్య సంఘము నాయకులు పురప్రముఖులు పాల్గొన్నారు

## లంచం తీసుకుంటూ పట్టుబడిన విద్యుత్ శాఖాధికారి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** మరో అవినీతి తిమింగలం ఏసిపి వలలో చిక్కింది.గృహ వినియోగానికి ట్రాన్స్ఫార్మర్స్ కావాలి అంటూ వచ్చిన వినియోగదారుని నుంచి చేతివాటానికి అలవాటపడ్డ ఏడీఈ డబ్బులు డిమాండ్ చేసి ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. విద్యుత్ ఏడీఈ .గచ్చిబౌలి ఏడీఈ కార్యాలయం పై శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. వినియోగదారును నుంచి రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు గచ్చిబౌలి ఏడీఈ సతీష్ .ట్రాన్స్ఫార్మర్ ఇచ్చేందుకు ఓ వినియోగదారును నుంచి రూ.75 వేలు డిమాండ్ చేశాడు గచ్చిబౌలి ఏడీఈ సతీష్.సదరు బాధితుడు వద్ద ముందుగా రూ.25 వేలు తీసుకున్న ఏడీఈ.శుక్రవారం మిగతా రూ.50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతుల ఏర్పాట్లు

- స్టేడియం మరమ్మత్తులు, అదనపు సౌకర్యాలకు కోసం ప్రతిపాదనలు
- సర్దార్ పటేల్ క్రీడా ప్రాంగణంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్):** క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సర్దార్ పటేల్ స్టేడియంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం ను సందర్శించారు. పటేల్ మైదానంలోని స్విమ్మింగ్ పూల్, షటిల్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ శిక్షణ రోప్, జిమ్నాస్టిక్స్ హాల్, లాన్ టెన్నిస్ కోర్టు, ఆర్చరీ కేంద్రం, వాల్ బాల్ కోర్టు, ఓపెన్ జిమ్, నెట్ క్రికెట్ గ్రౌండ్, వ్యాయామ కేంద్రం, నడక మార్గం, ఇన్ డోర్ గేమ్, స్టేడియంలో అవుట్‌డోర్ ప్రాంతాలను కలియతిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రీడాకారులకు మెరుగైన క్రీడావసతులు కల్పించడంతో పాటు సర్దార్ పటేల్ స్టేడియంను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటు, అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, క్రీడావసతుల కల్పనపై సంబందిత అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. క్రీడా అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి చేపట్టాల్సిన మార్పులు చేర్పులను సూచించారు. ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా ప్రాంగణంను తీర్చిదిద్దాలని, స్టేడియం స్థితిగతులపై మౌలిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, గోడల ఎత్తు పెంపు, కనీస మరమ్మత్తులు తక్షణమే పనులు చేసేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. దానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రీడాకారుల అవసరాలను గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. అనంతరం పోటీ క్రీడలకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంకా ఏమీ సౌకర్యాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు పౌష్టికాహారం, పండ్లు ఇవ్వాలని, వారికి ట్రాక్ సూట్స్, స్పోర్ట్స్ షూ, అవసరమైన క్రీడా సామాగ్రి అందించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మతీన్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

## రామావత్ సంధ్య వివాహానికి ఆర్థికసాయం



**మహేశ్వరం, ఫిబ్రవరి 14 ( నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి పరిధిలోని డిఎంకె ఫంక్షన్ హాల్‌లో గ్రామానికి చెందిన రామావత్ సునీత నరేష్ కుమార్తె సంధ్య వివాహానికి ఆర్థిక సాయం సభావాట్ సంతోష రాందాస్ కుటుంబ సభ్యులకు కలిసి రూ.10 వేల 116లు ఆర్థిక సాయం అందజేశారు. వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రామావత్ శ్రీను , పంత్య నాయక్, శ్రీను నాయక్, గోపి, రాములు, రవి నాయక్ కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కాలనీవాసులకు కమ్యూనిటీ హాల్ స్థలాన్ని కేటాయించాలి

- తహసీల్దార్‌కు వినతి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలో నివాసం ఉంటున్న స్థానికులకు సామాజిక అవసరాలకు కావలసిన స్థలాన్ని కేటాయించాలని శుక్రవారం జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాచుపల్లి తహసిల్దార్ పూల్ సింగు కు విజ్ఞాపన పత్రంఅందజేశారు. 2007వ సంవత్సరంలో స్థానిక విలేకరులకు సర్వేనెంబర్ 334 నిజాంపేటలో అప్పటి ప్రభుత్వం లేఅవుట్ చేసి స్థలాలను ఇచ్చిందని తహసిల్దార్ కు జర్నలిస్టులు వివరించారు. నాడు స్థలాలు ఇచ్చి ఇండ్లునిర్మించుకోవడానికి అవకాశం కల్పించిన ప్రభుత్వం కాలనీ సామాజిక అవసరాలకు స్థలం కేటాయించలేదని వివరించారు. స్థానిక కాలనీవాసుల అవసరాల రీత్యా జర్నలిస్టు కాలనీలో నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని సామాజిక అవసరాల కొరకు కేటాయించుటట్టు చూడాలని తాహ సిల్దారును జర్నలిస్టులు అభ్యర్థించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కు విజ్ఞాపనలు పంపిస్తానని తగిన నిర్ణయం తీసుకుంటామని తాసిల్దార్ జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట జర్నలిస్ట్ కాలనీ ఫౌండర్ అధ్యక్షుడు అస్కాని మారుతి సాగర్, అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, ఎం దేవేందర్ గుప్తా, ఏ. గోవిందరావు, మేకల జీతయ్య, కోట కృష్ణారావు, కొమటి రమేష్, పితాని శ్రీనివాసరావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సుంకిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగ నియామకపత్రాలు అందజేత



**మహేశ్వరం, ఫిబ్రవరి 14 ( నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గంలో మహిళలకు ఉపాధి అవకాశాల కల్పనకై ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారు ఇటీవల నిర్వహించిన ఇంటర్వ్యూలో అర్హత సాధించిన అభ్యర్థులకు టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. వెల్దండ మండలం చౌదర్పల్లి మరియు గొల్లోనిపల్లి గ్రామాలకు చెందిన 31 మంది మహిళలు నియామక పత్రాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...దాదాపు 3000 మంది వరకు నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు అందించడానికి ముందుకు వచ్చిన కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యంగా మహిళల కోసం ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా జాబ్స్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు సెలబ్రెటీ క్రికెట్ లీగ్ 2025 టి20 మ్యాచ్



**మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి14 (నినాదం న్యూస్):** ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరగనున్న పదకొండవ ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025 టీ20 మ్యాచ్ జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ద్విచక్ర వాహనాలు, కార్లకు విశాల ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పరిసరాల శుభ్రతకు సంబంధించిన కేంద్రప్రభుత్వ స్వచ్ఛభారత్ పథకం ను ప్రమోట్ చేస్తూ ఏర్పాటు చేసిన హోర్డింగ్ మీద సీపీ సంతకం చేశారు.

## అల్వాల్ ఎస్‌సి హెచ్‌ఓ రాహుల్ దేవ్‌కు ఉత్తమ జాతీయ పోలీస్ అవార్డు



**అల్వాల్, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్):** అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ హెచ్ ఓగా విధులు నిర్వహిస్తున్న రాహుల్ దేవ్ కు ఉత్తమ జాతీయ పోలీస్ అవార్డు లభించింది. భారత దేశంలోని శాశ్వత పోలీసు సిబ్బంది ఇతర సహాయక సిబ్బందికి పతకం.సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి చేతుల మీదుగా అందించబడింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ రాహుల్ దేవ్ అవార్డ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ తనకు జాతీయ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, పోలీస్ వ్యవస్థ కోసం మరెంతో కృషి చేస్తానని తెలిపారు.

# మత్స్య గిరీంద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

- **అరుదైన ఆలయానికి కొత్త హంగులు**
- **భక్తులకు సౌకర్యాల కల్పన**
- **బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే సత్యనారాయణ**



**కరీంనగర్, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్ ) :** శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని స్వామివారికి పట్టు వస్త్రాలు, పూలమాల సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అరుదైన శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి దేవస్థానం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మానకొండూరు నియోజకవర్గం పరిధిలో ఉండడం, ఆ స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మత్స్యగిరీంద్ర స్వామి వారి కరుణాకటాక్షాలతో కొత్తగట్టు గ్రామ ప్రజలే కాకుండా నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు ఆయన చెప్పారు. కొండపైన కొలువైన ఈ ఆలయం పరిసరాలు అహ్లాదకరమైన వాతావరణాన్ని కలిగి ఉండడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుందని ఆయన పేర్కొన్నారు. కొత్తగట్టు ఆలయానికి కొత్త హంగులులి తాను ఎమ్మెల్యేగా అయినప్పటి నుంచి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించానని అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కొత్తగట్టు దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి జిల్లా కార్యదర్శి బండారు తిరుపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పద్మ, కొత్తగట్టు గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు తిరుపతి, ఆలయ పూజారి మురళీధర చారితోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అలరించిన ఎడ్ల బండ్ల పోటీలు



**వెల్గటూర్, ఫిబ్రవరి14 (నినాదం న్యూస్) :** స్తంభం పల్లి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం ఎడ్ల బండ్ల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఉత్సవ కమిటీ సభ్యులు,ప్రజా ప్రతినిదులు,నాయకులు ప్రారంభించారు. మధ్యాహ్నం ప్రారంభమైన పోటీలు వీక్షకులను అలరించాయి. ఈ పోటీలలో 20 మంది పాల్గొనగా.. మొదటి బహుమతి (పావు తులం బంగారం)వెల్గటూర్ రమేష్,శకల్ల గ్రామం,రెండవ బహుమతి (8 తులాల వెండి) మెట్ పల్లి అజయ్ జగదేవ్ పేట గ్రామం, మూడవ బహుమతి ని సంయుక్తంగా (నాలుగు తులాల వెండి)షేక్ ఇమ్రాన్,పత్తిపాక పెంటయ్య, గెలుచుకున్నారు. మొదటి ముగ్గురు విజేతలకు దాతలు జంగిలి లక్ష్మణ్ శకళ్ళ గ్రామం,జిజి ఎమ్ పవన్ జగిత్యాల,మూడవ బహుమతిని అన్విక్ పటేల్,స్థంభం పల్లి లు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతల రాజయ్య,కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు రాధాకృష్ణను పరామర్శించిన ఐఎంఏ డాక్టర్ల బృందం




**జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :** నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ మాతృమూర్తి అయిత రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఉడుగుల సురేష్, డాక్టర్ కే సురంజన్, జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన రాధాకృష్ణ మాతృమూర్తి ఇటీవల మృతి చెందాయి విషయం తెలుసుకున్న ఐఎంఏ డాక్టర్ల బృందం వారి స్వగ్రామానికి వెళ్లి రాధాకృష్ణ మాతృమూర్తి చిత్రపటానికి ఘన నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఆమె మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని భగవంతుడా కుటుంబానికి అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిత వేణుగోపాల్ విలాసాగర్ గ్రామం మాజీ ఉపసర్పంచ్ అశోక్ కుమార్ గౌడ్, గణేష్ తదితరులు ఉన్నారు.

## న్యాయమూర్తిపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ



**జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :** హైదరాబాద్‌లో మహిళా న్యాయమూర్తిపై ఓ నేరస్థుడు బహిరంగ కోర్టులో దాడి చేయడాన్ని హుజురాబాద్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. అందుకు నిరసనగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోస్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం విధులను బహిష్కరించారు. గురువారం కేసు విచారణ జరుపుతున్న ఎల్ బి నగర్ సెషన్స్ జడ్జిపై నిందితుడు చేసిన దాడిని న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. కరడుగట్టిన నేరస్తుల కేసులు నిత్యం విచారించే జ్యుడీషియల్ అధికారుల భద్రత కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దాడికి గురైన మహిళా న్యాయమూర్తి ఇటీవలే హత్యాయత్నం కేసులో ఆ నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. అదే వ్యక్తి యొక్క ఇతర క్రిమినల్ కేసును విచారిస్తున్నప్పుడు, ముద్దాయి ఆకస్మాత్తుగా బహిరంగ కోర్టులో ఆ మహిళా జడ్జిపై దాడి చేసి, అతనిని శిక్షించినందుకు తీవ్ర పరిణామాలు ఉంటాయని న్యాయమూర్తిని మరియు ఆమె కుటుంబ సభ్యులను బెదిరించడం చాలా అమానుషమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మట్టెల తిరుపతి, న్యాయవాదులు ముక్కెర రాజు, మంచికట్ల శ్రీనివాస్, భానుకిరణ్, గోపు సమ్మిరెడ్డి,ఆకుల శ్రీనివాస్, కేశబోయిన అశోక్, పిట్టల రాజేశ్, రాజు, శ్రవణ్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష ప్రమాణ స్వీకారానికి తరలిన యూత్ కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా జక్కిడి శివ చరణ్ రెడ్డి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండలం పక్షాన గాంధీభవన్ లో జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో పార్టీ మరింత పటిష్టం చేయడం కోసం, పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడప గడపకు చేరవేసే విధంగా యువజన కాంగ్రెస్ ముందుంటుందని జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక మోత్కులగూడెం చౌరస్తా నుండి యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్,తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శులు రవి, అజయ్, వెంకటేష్, యువజన నాయకులు జావిద్, శివ, సతీష్, సల్మాన్, రాకేష్, అష్రఫ్, సురేష్, పవన్, రాజు, రవి, రాజేష్, ఆదర్శ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో ప్రతిపక్షాలు విష ప్రచారం

- **ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధినవుతా**
- **కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్) :** రానున్న కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఓటమిని ముందే అంగీకరించాయని భయంతోనే తనపై ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా వ్యక్తిగతంగా విష ప్రచారం చేస్తున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు.. శుక్రవారం జగిత్యాల జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.. ధర్మపురి జగిత్యాల, కోరుట్ల, నియోజకవర్గాల్లో పట్టభద్రులు కాంగ్రెస్ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలకు రిహార్సల్ లాంటివని కాంగ్రెస్ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు... కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వానికి పట్టభద్రులకు వారధిగా ఉండి వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు... కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు ప్రకటించి నిరుద్యోగ యువతకు భరోసా కల్పించిందని అన్నారు.. ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిపక్షాలు సోషల్ మీడియా ద్వారా చేసే విష ప్రచారాలను తిప్పికొట్టాలని.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి ప్రతి పట్టభద్రుని కలిసి వివరించాలని తెలిపారు.. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.. ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరు లక్ష్మణ్ కుమార్.. ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగ రావు పలువురు మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యాపారస్తులకి.. సేవకుడికి మధ్య పోటీ

- **బిజినెస్ మాన్ వర్సెస్ కామన్ మ్యాన్**
- **పట్టభద్రుల స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**



**కరీంనగర్, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్) :** మెదక్ ,అదిలాబాద్, కరీంనగర్, నిజాంబాద్ ,పట్టభద్రుల ఎన్నికల ప్రచారం సందర్భంగా ధర్మారం, వెల్గటూర్,జన్నారం, ఆదిలాబాద్,జైనూర్ లో ప్రచారం చేసారు ఆదిలాబాద్ లోని లిటిల్ ఫ్లవర్స్ లో ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడరు. కామన్ మ్యాన్ వర్సెస్ కార్పొరేట్ మ్యాన్ మధ్య జరుగుతున్న పోటీ గమనించండి కార్పొరేట్ మ్యాన్ ఎప్పటికీ కూడా బిజినెస్ బిజినెస్ వ్యాపారం తన కుటుంబం తన దగ్గర బంధువులు తనకు సంబంధించిన వ్యక్తుల గురించి మాత్రమే ఆలోచిస్తాడు వ్యాపారస్తులు తన కుటుంబం గురించి ఆలోచించే వ్యక్తి అందుకే తనని వ్యాపారంలో వ్యాపారస్తులు దిట్ట అంటారు కేవలం వాళ్లంతా కూడా వ్యాపారానికి మాత్రం పని చేస్తారు సేవ చేయడానికి కాదు అన్నారు. నేను సర్వీస్ మాన్ సేవ చేయడానికి వచ్చిన కాబట్టి వ్యాపారస్తులకి మధ్య సేవకుడికి మధ్య పారస్తునికి మధ్య పోటీ జరుగుతుంది కాబట్టి అర్థం చేసుకొని తనదైన శైలిలో వాళ్ళందరికీ కూడా సమస్యలను సాధించి సమస్యలను తీర్చి మీ అందరిని కూడా సంతృప్తి చెందే విధంగా పనిచేస్తానని తెలియజేస్తున్నాను అందుకే నాకు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని మీ అందరిని మనవి చేస్తున్నాను అన్నారు. నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రజాబంధులతో వచ్చే జీతం ఏదైతే ఉందో దానిని పట్టభద్రులకే ఖర్చు చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రంగినేని పవన్ రావు ట్రస్మా జిల్లా అధ్యక్షులు, పురుషోత్తం రెడ్డి ఉపాధ్యక్షులు, అమీరొద్దీన్, పటాస్కర్, రాజేశ్వర్ గురూజీ, షబ్బీర్ ట్రస్మా బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరించొద్దు

- **ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**



**కరీంనగర్, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం విస్మరించొద్దని,సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కులకు గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని,ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేయడానికి ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గానీ,దేశంలో గానీ జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత టీ ఆర్ ఎస్,బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు, వెంకట్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పదవీ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. పెన్షన్ స్కీంతో పాటు జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఫెడరేషన్ రాష్ట్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకున్న రైల్వే రాయితీ పాస్ సౌకర్యాన్ని కేంద్ర ప్రభుత్వం తీసేయడం అన్యాయమని, ఈ సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ, జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఫెడరేషన్ పోరాడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, సురేష్, సహాయ కార్యదర్శి కిరణ్, కొమ్ము గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

- **డబ్బులు ఉన్నవారికి నిరుపేదలకు జరుగుతున్న ఎన్నికలు**
- **బీఎస్పీ నుంచి బరిలో పట్టభద్రుల అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**



**కరీంనగర్, ఫిబ్రవరి 14(నినాదం న్యూస్) :** కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ పట్టభద్రుల అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ, కార్పొరేట్ శక్తులకు, సామాన్య వ్యక్తికి జరుగుతున్న ఎన్నికలని అన్నారు, గత 15 సంవత్సరాల నుంచి వివిధ రకాలుగా ప్రజలకు సేవ చేస్తూ ప్రజల్లో ఒక వ్యక్తిగా మమేకమైతు వస్తున్నానని పట్టభద్రులందరూ నన్ను ఆశీర్వదించాలని, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాకుండా ఒక బీసీ బిడ్డగా నన్ను శాసనమండలికి పంపించాలని కోరారు, అదేవిధంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మాట్లాడుతూ కేవలం తమ విద్యాసంస్థలు కాపాడుకోవడం కోసమే, సొంత ప్రయోజనాల కోసమే ముందుకు వస్తున్నాడని, ఏనాడు ప్రజలను దగ్గరికి తీసుకొని సేవ చేసిన దాఖలు లేవని అలాంటి వ్యక్తులు బీఫామ్ తీసుకొని ముందుకు వస్తున్నారని వారిని పట్టభద్రులు గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని వారు అన్నారు, అలాంటివారు శాసనమండలికి పంపిస్తే నిరుద్యోగులకు పట్టభద్రులకు ఒరుగకట్టేది ఏముండదు అని కేవలం తమ సంస్థలను కాపాడుకోవడం కోసమే ముందుకు వస్తున్నారని కావున మేధావులు అయినటువంటి పట్టభద్రులు ఆలోచన చేసి బిఎస్పి అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ నిమిషాని రామచందర్ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరు ఇసుక యార్డులో ప్రత్యేక బృందం తనిఖీ



**జమ్మికుంట ఫిబ్రవరి14 (నినాదం న్యూస్) :** వీణవంక మండలం చల్లూరు లోని ఇసుక స్టాక్ యార్డ్, రీచ్ పాయింట్ వద్ద ప్రత్యేక బృందం శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టింది. రెవిన్యూ, మైన్స్, పోలీస్, రవాణా శాఖ అధికారుల బృందం ఇసుక స్టాక్ యార్డులోని నిల్వలను పరిశీలించింది. రాయల్టీ ఇన్ స్పెక్టర్ నమోదు చేసిన ఇసుక రవాణా వివరాల రిజిస్టర్లు తనిఖీ చేసింది. ఈ సందర్భంగా మైనింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాఘవరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. చల్లూరు రోడ్డులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని, పోలీస్, రెవెన్యూ, మైన్స్, రవాణా ఉద్యోగులతో ఏర్పాటు చేసిన బృందం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వరరావు, వీణవంక పోలీస్ ఇన్స్పెక్టర్, తహసిల్దార్, రెవిన్యూ, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

- **ఎల్ఐసి ఉద్యోగులను కలిసి ఓటు అభ్యర్థించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, ఫిబ్రవరి14 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రజా పాలనను ఆశీర్వదించాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎల్ఐసి ఉద్యోగులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. నరేందర్ రెడ్డి కి పట్టభద్రుల సమస్యల పై పూర్తి అవగాహన ఉందని రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అన్నిటిని పరిష్కరించగలిగే నాయకుడు నరేందర్ రెడ్డే అని అన్నారు. ఇప్పటికే యాభై ఆరువేల ఉద్యోగాలు కల్పించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని కాళీలను భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకుంటుందని కోమటిరెడ్డి అన్నారు. ఉద్యోగుల సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు దన్న సింగ్,ఎండి తాజ్,శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,షబానా మహమ్మద్, ముల్కల కవిత,అస్థాపురం తిరుమల జ్యోతిరెడ్డి,రజితా రెడ్డి, హసీనా, స్వప్న, పద్మ, శిల్ప, మూల జైపాల్, నెల్లి నరేష్, సుదర్శన్,కిషన్, సలీమొద్దిన్,షెహన్ష, మాసూంఖాన్ , ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా స్వామివారి చిన్న రథోత్సవం



**జమ్మికుంట, ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణం లోని శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం 86వ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం జమ్మికుంట పురవీధుల గుండా స్వామివారి చిన్న రథోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. కోలాటాలు తపస్వి డాన్స్ అకాడమీ శ్వేతా హుజురాబాద్, భవాని భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాటాలు కూచిపూడి భరతనాట్యలతో భక్తులను మంత్ర ముగ్దలను చేసింది. భక్తి పాటలతో చిన్న పిల్లలు వేష దారణాల తో పట్టణ పురవీధుల మీదుగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారి చిన్న రథోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు మండల లేముల వేణుగోపాల శర్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యాన్ని కూడా
# దరికి చేరనివ్వని చిట్కా



.ప్రకృతి మనకు అత్యంత శక్తివంతమైన ఔషధ గుణాలున్న ఆహార పదార్థాలను అందించింది. అందులో తేనె , వెల్లుల్లి అనేవి అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. వీటిని రోజువారి వంట్లో ఉపయోగిస్తాం. వీటిని కలిపి తింటే శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఆయుర్వేదం , నేచురోపథీ ప్రకారం, ఈ రెండు పదార్థాలు శరీరాన్ని డిటాక్స్ చేయడంతో పాటు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది: తేనె – వెల్లుల్లి రెండు కూడా నేచురల్ యాంటీబయాటిక్స్. వెల్లుల్లిలో అలిసిన్ అనే రసాయనం ఉంటుంది, ఇది బ్యాక్టీరియా, వైరస్‌లను నాశనం చేయగలదు తేనెలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. నిత్యం ఖాళీ కడుపుతో తేనె-వెల్లుల్లి తీసుకుంటే రోగనిరోధక వ్యవస్థ మరింత బలపడుతుంది. వెల్లుల్లి రక్తాన్ని పలుచని చేయడంతో పాటు, హృదయ సంబంధిత వ్యాధుల ముప్పును తగ్గిస్తుంది. తేనె హెచ్చిన గుండె జబ్బులను నివారించేందుకు సహాయపడుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంతో పాటు, బీపీని కంట్రోల్ చేస్తుంది. నిత్యం తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు రాకుండా ఉండటానికి సహాయపడుతుంది. వృద్ధాప్యం ఆలస్యమయ్యేలా చేస్తుంది: వెల్లుల్లి పేగులలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, మంచి బ్యాక్టీరియా పెరిగేలా చేస్తుంది. తేనె కూడా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచి, గ్యాస్, అజీర్ణం, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పేగుల్లో గల హెలికోబాక్టర్ పైలోరీవంటి హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించే శక్తి వెల్లుల్లికి ఉంది. తేనెలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ముప్పు తగ్గించి ముడతలు ఆలస్యంగా రావడానికి సహాయపడుతుంది. వెల్లుల్లి శరీర కణాల్లో జరిగే ఆక్సిడేటివ్ డ్యామేజిని తగ్గిస్తుంది. కొవ్వును కరిగిస్తుంది: వెల్లుల్లి కొవ్వు కణాల శక్తిని పెంచి, వాటిని వేగంగా కరిగించేలా చేస్తుంది. తేనెలో ఉండే నేచురల్ ఎంజైములు శరీరంలోని మెటబాలిజాన్ని పెంచి, కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి. తేనె, వెల్లుల్లి కలిపిన మిశ్రమాన్ని గోరువెచ్చని నీటితో తీసుకుంటే బరువు త్వరగా తగ్గుతుంది. వెల్లుల్లిలోని సల్ఫర్ సమ్మేళనాలు శరీరంలోని హానికరమైన టాక్సిన్లను బయటకు పంపడానికి సహాయపడతాయి. లివర్ పనితీరును మెరుగుపరిచే శక్తి తేనెకు ఉంది. రోజుకు ఒక వెల్లుల్లి రెబ్బను తేనెతో కలిపి తింటే, శరీరంలోని హానికరమైన రసాయనాలు త్వరగా బయటకు పోతాయి. చర్మ ఆరోగ్యం మెరుగుపరిచే గుణం: తేనె మాయిశ్చరైజర్ లా పని చేస్తుంది, చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా మారుస్తుంది. వెల్లుల్లి లోని యాంటీబ్యాక్టీరియల్ గుణాలు మొటిమలు, చర్మ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ మిశ్రమాన్ని చర్మంపై ప్యాక్‌లా వేసుకుంటే కూడా మంచి ఫలితాలు కనిపిస్తాయి. తేనె ప్రాణాయామం, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాన్ని కలిగి ఉంటుంది. వెల్లుల్లి గొంతు ఇన్‌ఫెక్షన్, దగ్గు, గుండెపోటు సమస్యలను తగ్గిస్తుంది. గోరువెచ్చని నీటితో తేనె, వెల్లుల్లి తీసుకుంటే ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలు తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణ: తేనె రక్తంలో చక్కెర స్థాయిని సమతుల్యం చేస్తుంది. వెల్లుల్లి ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రేరేపించి రక్తంలో షుగర్ లెవెల్స్‌ను నియంత్రించగలదు. అయితే, తక్కువ మోతాదులో మాత్రమే తీసుకోవడం మంచిది. వెల్లుల్లి మెదడుకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచి, మతిమరుపును తగ్గించడానికి సహాయపడుతుంది. తేనె మెదడు నరాలను శక్తివంతం చేసి ఊహాశక్తి పెంచుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గించి మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. తీసుకునే విధానం: ఉదయం ఖాళీ కడుపుతో ఒక వెల్లుల్లి రెబ్బను బాగా ముద్ద చేసి, ఒక చెంచా తేనెతో కలిపి తినాలి. దీన్ని తీసుకున్న 30 నిమిషాల తర్వాత మాత్రమే అల్పాహారం చేయాలి. మంచి ఫలితాల కోసం కనీసం 30 రోజులు కొనసాగించాలి. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగా వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.



# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే

**.మూత్రపిండాలు మన శరీరంలో అతి ముఖ్యమైన అవయవాలుగా పరిగణించబడతాయి. ఇవి రక్తాన్ని శుద్ధి చేయడం, శరీరంలో నీటి సమతుల్యతను కాపాడడం, విసర్జన వ్యర్థాలను బయటికి పంపించడం, రక్తపోటును నియంత్రించడం వంటి అనేక ముఖ్యమైన పనులను నిర్వహిస్తాయి. అయితే, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే, మూత్రపిండాలకు సంబంధించి అనేక సమస్యలు తలెత్తవచ్చు. దీని వల్ల కిడ్నీ స్టోన్స్, మూత్రపిండాల వైఫల్యం క్రానిక్ కిడ్నీ డిసీజ్ వంటి వ్యాధులు సంభవించవచ్చు. అందువల్ల, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం చాలా ముఖ్యం.పండ్లు, కూరగాయలు, గింజలు, పొట్టు ఉన్న ధాన్యాలు ఎక్కువగా తీసుకోవడం మంచిది. ఉప్పును అధికంగా తీసుకోవడం మూత్రపిండాలకు హానికరం. అధిక ఉప్పు శరీరంలో రక్తపోటును పెంచి కిడ్నీలపై ఒత్తిడిని పెంచుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్, మరియు ఎక్కువ ఉప్పు, కొవ్వు కలిగిన ఆహారాలను తగ్గించాలి.**

### తగినంత నీరు తాగడం

.శరీరంలో టాక్సిన్లు (విషపదార్థాలు) బయటికి వెళ్లడానికి మూత్రపిండాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. తగినంత నీరు తాగకపోతే, ఈ టాక్సిన్లు శరీరంలో పేరుకుపోయి మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తాయి. రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తాగడం మంచిది. ప్రత్యేకంగా వేసవిలో మరింత నీరు తీసుకోవడం అవసరం. కిడ్నీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి పోషకాలు సమతుల్యంగా ఉండే ఆహారం తీసుకోవాలి.

### షుగర్ స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం

.మధుమేహం కిడ్నీల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా మూత్రపిండాల పనితీరును మెరుగుపరచవచ్చు. మధుమేహం ఉన్నవారు కిడ్నీ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం తీసుకోవడం మూత్రపిండాలపై ఒత్తిడిని పెంచవచ్చు. కాబట్టి, ప్రోటీన్ తీసుకోవడంలో సమతుల్యత పాటించడం ముఖ్యం. ముఖ్యంగా, కిడ్నీ సంబంధిత సమస్యలు ఉన్నవారు అధికంగా మాంసాహారం, గుడ్లు, పప్పుదినుసులు తినకుండా డాక్టర్ సలహా మేరకు ప్రోటీన్ పరిమితంగా తీసుకోవాలి.

### రక్తపోటును నియంత్రించడం


.అధిక రక్తపోటు మూత్రపిండాల దెబ్బతినడానికి ప్రధాన కారణాలలో ఒకటి. కాబట్టి, నిత్యం రక్తపోటును గమనిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం అవసరం. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నడక, యోగా, స్విమ్మింగ్, సైక్లింగ్ వంటి వ్యాయామాలు కిడ్నీ ఆరోగ్యానికి మంచివి. మెరుగైన జీవనశైలిని అలవర్చుకోవడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. మెడిటేషన్, యోగా, తగినంత నిద్ర, సంతోషంగా ఉండే అలవాట్లు మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతాయి

### మద్యం, పొగ తాగడం మానుకోవడం

.ధూమపానం మూత్రపిండాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయి. వీటి కారణంగా మూత్రపిండాల పనితీరు మందగిస్తుంది. కాబట్టి, వీటిని పూర్తిగా మానుకోవడం ఉత్తమం.మూత్రాన్ని ఎక్కువ సేపు నిల్వ చేయడం మూత్రపిండాలకు హానికరం. దీని వల్ల మూత్రాశయంలో బాక్టీరియా పెరిగి మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్లు కలిగే అవకాశం ఉంది. కాబట్టి, మూత్రం పూడిన వెంటనే బయటికి వెళ్లడం మంచిది.

### డాక్టర్ సలహా తీసుకోవడం

.కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, క్రమం తప్పకుండా మెడికల్ చెకప్ చేయించుకోవడం మంచిది. ముఖ్యంగా, కుటుంబంలో కిడ్నీ సమస్యలు ఉన్నవారికి దీని అవసరం ఎక్కువ. రక్తపరీక్షలు, మూత్రపరీక్షలు చేయించడం ద్వారా మూత్రపిండాల పనితీరును పర్యవేక్షించవచ్చు.



# మార్కెట్

## అదరగొట్టిన పెన్నీ స్టాక్.. లక్ష పెడితే 5 ఏళ్లకే రూ.4 కోట్లొచ్చాయ్.. ఇప్పుడు ఎలా ఉందంటే?




.టెక్స్‌టైల్ రంగానికి చెందిన ప్రముఖ కంపెనీ స్టాక్ అదరగొట్టింది. కేవలం రూ.20లోపే లభించే ఈ స్టాక్ గడిచిన 5 సంవత్సరాల కాలంలో 4000 శాతం మేర పెరిగింది. లక్ష రూపాయలు పెడితే ఏకంగా రూ.4 కోట్లు అందించింది. మరి ఆ స్టాక్ ఇప్పుడు ఎలా ఉందో తెలుసుకుందాం. దేశీయ స్టాక్ మార్కెట్లో చాలా తక్కువ ధరకే లభించే కొన్ని పెన్నీ స్టాక్స్ తమ ఇన్వెస్టర్లను తక్కువ సమయంలోనే మల్టీమిలియనీర్లను చేస్తుంటాయి. అలాంటి కోవకే చెందుతుంది ప్రముఖ టెక్స్‌టైల్ కంపెనీ లోరెంజిని అప్పారెల్స్ లిమిటెడ్ స్టాక్. ఇటీవలి కాలంలో నెగెటివ్ రిటర్న్లు ఇస్తున్నప్పటికీ.. దీర్ఘకాలంలో చూసుకుంటే హైరిటర్న్లు ఇచ్చింది. 5 ఏళ్ల క్రితం లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు రూ.4 కోట్లు వచ్చి ఉంటాయి. మరి ఈ స్టాక్ గురించి తెలుసుకుందాం.

.లోరెంజిని అప్పారెల్స్ లిమిటెడ్ కంపెనీ 2007లో ప్రారంభించారు. మోంటైల్ బ్రాండ్ ద్వారా మహిళలు, పురుషులకు సంబంధించిన రెడీ మేడ్ బట్టల డిజైన్, తయారీ, మార్కెటింగ్ చేస్తుంది. ఫార్మల్, సెమీ ఫార్మల్, క్యాజువల్ దుస్తులు అందిస్తోంది. ప్రత్యేక స్టోర్లు, ఆన్‌లైన్ ద్వారానూ విక్రయిస్తోంది. అలాగే కొన్ని బట్టల ఉత్పత్తి కోసం థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లనూ ఉపయోగిస్తోంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ.250 కోట్లకుపైగా ఉంది.ఈ ఆర్థిక సంవత్సరం 2024-25కి సంబంధించి డిసెంబర్ 2024తో ముగిసిన మూడో త్రైమాసికంలో ఈ టెక్స్‌టైల్ కంపెనీ నెట్ సేల్స్ 68 శాతం పెరిగి రూ.21.27 కోట్లుగా నమోదు చేసింది. అలాగే కంపెనీ నికర నష్టం రూ.1.62 కోట్లుగా చూపించింది. ఇక గడిచిన 9 నెలల ఫలితాలను గమనిస్తే కంపెనీ నెట్ సేల్స్ 12 శాతం వృద్ధితో రూ. 49.50 కోట్లుగా ఉండగా.. నెట్ ప్రాఫిట్ 149 శాతం పెరిగి రూ.12.41 కోట్లుగా నమోదు చేసింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీలో లోరెంజిన్ అప్పారెల్స్ లిమిటెడ్ కంపెనీ స్టాక్ ఫిబ్రవరి 14వ తేదీన శుక్రవారం స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో 1.98 శాతం నష్టంతో రూ.14.82 వద్ద ట్రేడింగ్ అవుతోంది. గత నెల రోజుల్లో 11.94 శాతం నష్టపోయింది. గత ఏడాది కాలంలో 47 శాతం నష్టపోయింది. అయితే, గడిచిన మూడేళ్ల కాలంలో ఈ స్టాక్ 2000 శాతం మేర లాభాలు అందించింది. లక్ష పెట్టిన వారికి మూడేళ్లలోనే మూడు కోట్ల రూపాయలు అందించింది. ఇక 5 సంవత్సరాల్లో 4 వేల శాతం పెరిగింది. లక్ష రూపాయలకు రూ.4 కోట్లు అందించింది.

# ట్రంప్ రెసీప్రోకల్ ప్రకటనతో ఒడిదుడుకులు

### భారీ నష్టాల్లో ముగిసిన దేశీయ మార్కెట్లు

**.ముంబై, ఫిబ్రవరి14 (నినాదం న్యూస్):** దేశీయ స్టాక్ మార్కెట్ ఈ వారమంతా భారీ నష్టాలను చవిచూసింది. లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు.. దానికి తోడుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన మార్కెట్‌ను తీవ్రంగా దెబ్బకొట్టింది. మొత్తంగా దేశీయ స్టాక మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. భారత్ సహా ఇతర దేశాలపై రెసిప్రోకల్ టారిఫ్‌లను విధిస్తాననే నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించుకోవడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో దాదాపు 700 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ సైతం 22,774.85 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఆఖర్లో రెండు బెంచ్ మార్క్ సూచీలు కోలుకున్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్సలో అమ్మకాల ఒత్తిడి కొనసాగింది.



.సెన్సెక్స్ ఉదయం 76,388.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,138.97 ) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. రోజంతా ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 75,439.64 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 199 పాయింట్ల నష్టంతో 75,939.21 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 102.15 పాయింట్ల నష్టంతో 22,929.25 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 9 పైసలు బలపడి 86.84 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక సిమెంట్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక, ఎన్టీపీసీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. నెస్లే ఇండియా, ఐసీఐసీఐ బ్యాంక, ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 75.44 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు మరింత పెరిగి 2960 డాలర్ల వద్ద గరిష్ఠ స్థాయికి చేరింది. 3 వేల డాలర్ల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. భారత్ మిత్ర దేశమైనా పరస్పర పన్నుల విషయంలో వెనక్కి తగ్గబోనని ట్రంప్ సున్నితంగా తేల్చి చెప్పారు. భారత్ సహా ఇతర దేశాలపై పరస్పర పన్నులు తప్పవని ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్లపై గట్టి ప్రభావమే చూపాయి. అటు విదేశీ సంస్థాగత మదుపర్లు.విక్రయాలు కొనసాగుతుండడం మార్కెట్ల పతనానికి కారణమవుతున్నాయి. డాలర్ విలువ, అమెరికా బాండ్ రాబడులు తగ్గితేనే ఈ విక్రయాలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

.ప్రధాన కంపెనీలు సైతం మూడో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను ప్రకటించకలేకపోవడం మార్కెట్ల నష్టాలకు మరో కారణంగా నిపుణులు భావిస్తున్నారు. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. తాజాగా ప్రధాని వెరీడీ పర్యటన తర్వాత కూడా ట్రంప్ ఆలోచనలో మార్పు కనిపించలేదు. టారిఫ్‌లు తగ్గించే ప్రసక్తేలేదని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో శు క్రవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. చివరి దాకా రెడ్‌లోనే కొనసాగాయి. ఇక ముగింపులో సెన్సెక్స్ 199 పాయింట్లు నష్టపోయి 75, 939 దగ్గర ముగియగా.. నిఫ్టీ 102 పాయింట్లు నష్టపోయి 22, 929 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 86.83 దగ్గర ముగిసింది.నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, సన్ ఫార్మా, ట్రెంట్ అత్యధికంగా నష్టపోగా బ్రిటానియా ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, టీసీఎస్ లాభపడ్డాయి. మిడ్‌క్యాప్ ఇండెక్స్ 2 శాతానికి పైగా క్షీణించగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 3 శాతానికి పైగా క్షీణించింది. వీరీడియా, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, ఫార్మా, పీఎస్‌యు బ్యాంక, రియాల్టీ, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎనర్జీ 1-3 శాతం క్షీణించడంతో అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి.

## మీకు బైక్ ఉందా? అయితే మీరు ఉచితంగా పెట్రోల్ పొందొచ్చు

ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థ భారత్ పెట్రోలియం ఫౌండేషన్ డే ఫెస్ట్ ఆఫర్ 2025 తీసుకొచ్చింది. ఫ్రీ పెట్రోల్‌తో పాటు రూ.1000 కూపన్ పొందవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.ప్రస్తుతం దేశంలో పెట్రోల్ ధరలు గరిష్ఠ స్థాయిలోనే ఉన్నాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు స్వల్పంగా తగ్గించిన కేంద్ర ప్రభుత్వం ఆ తర్వాత ఎలాంటి మార్పు చేయలేదు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినప్పుడు కూడా దేశీయంగా ధరలు తగ్గించలేదు. దీంతో వాహనదారులపై అదనపు భారం పడుతుందని చెప్పవచ్చు. వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు ఎక్కడ పెట్రోల్ తక్కువకు లభిస్తోందనని వెతుకుతుంటారు. క్రెడిట్ కార్డుల ద్వారా పెట్రోల్ కొట్టించుకుని సర్ ఛార్జీలు తగ్గించుకోవాలని భావిస్తారు. ఇలా ఎంతో కొంత భారం తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. అయితే, అలాంటి వారందరికీ ఓ బంపర్ ఆఫర్ ఉంది.ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఫౌండేషన్ డే ఫెస్ట్ తీసుకొచ్చింది. ఈ సంస్థ ప్రారంభించి 45 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక ఆఫర్ తెచ్చింది. ఈ ఆఫర్ జనవరి 24, 2025 నే మొదలైంది. ఈ ఫిబ్రవరి 28, 2025 వరకు పౌండేషన్ డే ఫెస్ట్ ఆఫర్ కొనసాగనుంది. ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా పెట్రోల్ పొందడంతో పాటుగా రూ. 1000 కూపన్ పొందవచ్చు. ఈ ఆఫర్ ఎంపిక చేసిన బీపీసీఎల్ ఫ్యూయల్ స్టేషన్లలో అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది. ఈ ఆఫర్ పూర్తి వివరాలు తెలుసుకుందాం.ఆఫర్ ఫిబ్రవరి 28, 2025 వరకు ఉంటుంది. ఈ ఆఫర్ సమయంలో టూ-వీలర్ యూజర్లు 1 మ్యాక్ 4టీ ల్యూబ్రికెంట్ ఆయిల్ కొనుగోలు చేయాలి. ఈ ఆయిల్ ఎంపిక చేసిన బీపీసీఎల్ ఫ్యూయల్ స్టేషన్లలో ఉచితంగానే మారుస్తారు. ఈ ఆయిల్ ఛేంజ్ చేసుకున్న ప్రతిసారి రూ. 75 విలువైన పెట్రోల్ ఉచితంగా లభిస్తుంది. ఆపైన రూ. 1000 వరకు విలువైన స్క్రాచ్ కూపన్ లభిస్తుంది. టూ-వీలర్ ఉన్న వారికి ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ఉచితంగా ఆయిల్ ఛేంజ్ చేసుకోవడంతో పాటు ఉచిత పెట్రోల్, స్క్రాచ్ కార్డ్ సైతం పొందవచ్చు. దాని ద్వారా రూ. 1000 వరకు పొందే అవకాశం ఉంటుంది. పూర్తి వివరాలకు సమీపంలోని బీపీసీఎల్ పెట్రోల్ బంకులను సంప్రదించవచ్చు.బీపీసీఎల్ అధికారిక వెబ్‌సైట్లో చూడవచ్చు.

# ఆదాయం రూ.12 లక్షలలోపు ఉంటే.. ఫైల్ చేయక్కర్లేదా?

.కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచింది. కొత్త పన్ను విధానంలో ఈ అవకాశం కల్పించింది. అంటే రూపాయి కూడా పన్ను కట్టక్కర్లేదు. మరి రూ. 12 లక్షల లోపు ఆదాయం ఉన్న వారు ఐటీ రిటర్నులు ఫైల్ చేయాల్సిన అవసరం లేదా? పన్ను నిపుణులు ఏం చెబుతున్నారు? ప్రతి ట్యాక్స్ పేయర్ కచ్చితంగా ఈ విషయాలు తెలుసుకోవాలి. వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు అదిరే శుభవార్త అందిస్తూ బడ్జెట్ 2025లో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్ను లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. కొత్త పన్ను విధానంలో ఇన్‌కమ్ ట్యాక్స్ పరిమితిని రూ.12 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 ప్రారంభం ఏప్రిల్ 1, 2025 నుంచి ఇది అమలులోకి రానుంది. సెక్షన్ 87%ఋ% కింద పన్ను రిబేట్ ద్వారా రూ.12 లక్షల వరకు ఎలాంటి ట్యాక్స్ పడదు. అలాగే బేసిక్ ఇన్‌కమ్ ఎగ్జెంప్షన్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంచారు. ఆ తర్వాత పన్ను శ్లాబులు వర్తిస్తాయి. వాటిల్లోనూ కీలక మార్పులు చేశారు.




.వచ్చే ఏడాది నుంచి అధికారికంగా రూ.4 లక్షల లోపు ఆదాయం ఉన్న వారు పన్ను కట్టక్కర్లేదు, ట్యాక్స్ రిటర్న్లు ఫైల్ చేయక్కర్లేదు. అయితే మరి రూ.4 లక్షల నుంచి రూ.12 లక్షల ఆదాయం ఉన్న వారికి సైతం ట్యాక్స్ లేదని చెప్పారు కదా వారు కూడా ఐటీ రిటర్నులు ఫైల్ చేయాల్సిన అవసరం లేదా? ట్యాక్స్ నిపుణులు ఏం చెబుతున్నారు? ఈ కథనంలో తెలుసుకుందాం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో కొత్త పన్ను విధానంలో రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు ఆదాయం ఉన్న వారు, పాత పన్ను విధానంలో రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి ట్యాక్స్ పడదు. సెక్షన్ 87ఏ కింద రిబేట్ లభిస్తుంది. అయితే, ఈ రిబేట్ క్లెయిమ్ చేసుకోవాలంటే కచ్చితంగా ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేయాలని ట్యాక్స్ నిపుణులు చెబుతున్నారు. ట్యాక్స్ లిమిట్ పరిధిలోనే ఉన్నాం కదా అని రిటర్న్ ఫైల్ చేయకుండా ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. బడ్జెట్ 2025లో రిబేట్ కొత్త పన్ను విధానంలో రూ.25 వేల నుంచి రూ.60 వేలకు పెంచారు. అయితే, ఈ రిబేట్ అనేది స్పెషల్ రేట్ ఆదాయాలైన దీర్ఘకాల మూలధన లాభాలు, స్వల్ప కాల మూలధన లాభాలు లేని వారికి మాత్రమే వర్తిస్తుంది.

.సెక్షన్ 87ఏ రిబేట్ పెంచి ట్యాక్స్ పడకుండా చేసినప్పటికీ ఈ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు ఐటీఆర్ ఫైల్ చేయాల్సిందేనంటున్నారు నిపుణులు. ఎవరైతే రూ.4 లక్షల పైన రూ.12 లక్షల లోపు ఆదాయం ఉంటుందో వారి వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఐటీఆర్ ఫైల్ చేయకపోతే ఆటోమేటిక్‌గా సెక్షన్ 87ఏకి అర్హత పొందరని హెచ్చరిస్తున్నారు. అంటే కచ్చితంగా ఐటీ రిటర్నులు ఫైల్ చేయాల్సిందేనంటున్నారు. ట్యాక్స్ పేయర్లు కచ్చితంగా ఈ విషయాలను గుర్తు పెట్టుకోవాలి.ఎవరైతే రూ.4 లక్షల నుంచి రూ.12 లక్షల లోపు ఆదాయం కలిగి ఉండి, వచ్చే ఆర్థిక సంవత్సరంలో గడువు తేదీలోపు ఐటీ రిటర్నులు ఫైల్ చేయకపోతే వారికి ఐటా శాఖ నుంచి నోటీసులు అందుతాయని ట్యాక్స్ నిపుణులు చెబుతున్నారు. ట్యాక్స్ చెల్లించలేదని ఈ నోటీసులు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఈ నోటీసులకు స్పందనగా సెక్షన్ 87ఏ రిబేట్ క్లెయిమ్ చేయాల్సి ఉంటుందని, అయితే, ఐటీ రిటర్నులు ఫైల్ చేయనందుకు పెనాల్టీలు కట్టాల్సి వస్తుందంటున్నారు. సెక్షన్ 271 కింద ఐటీఆర్ ఫైల్ చేయనందుకు భారీగా పెనాల్టీ విధించే అధికారం ట్యాక్స్ అసెస్సింగ్ అధికారులకు ఉంటుందని తెలుపుతున్నారు. రూ.5 లక్షలలోపు ఆదాయం ఉంటే రూ.1000, ఆపైన అయితే రూ.5000 ఫైన్ కట్టాల్సి వస్తుంది.

# వనదేవతల జాతరల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం
- రాబోయే జాతరకు నిధుల పెంపుకు కృషి చేస్తా
- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ములుగు ప్రతినిధి (నినాదం):** అన్ని వర్గాల ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకునే వనదేవతల జాతరల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మేడారం మినీ జాతరలో బాగంగా శుక్రవారం కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ సమ్మక్క సారలమ్మ, కొండాయి మండలంలోని గోవిందరాజులు నాగులమ్మ, సారలమ్మ జాతరలకు ఆమె హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన దేవతలగా కొలువబడే సమ్మక్క సారలమ్మల దీవెనలు రాష్ట్ర ప్రజలపై, ప్రజాప్రభుత్వంపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లులు సమ్మక్క సారలమ్మ అని ఈ జాతరల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. మేడారం మినీ జాతర, కొండాయి, ఐలాపూర్, బయ్యక్కపేటలో



కొలువుదీరిన సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామని ఆమె వివరించారు. రాబోయే జాతరకు నిధులు పెంచే విధంగా తనవంతు కృషి చేస్తానని, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మరిన్ని ఏర్పాట్లు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలను మరో లగచర్లగా మార్చకండి

- తక్షణమే ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని రద్దు చేయండి
- మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు
- నిరసనలో పాల్గొని రైతులకు మద్దతు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, మాణిక్ రావు, చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు



**జిన్నారం/పటాన్ చెరు ఫిబ్రవరి 14 (నినాదం న్యూస్) :** గుమ్మడిదలను మరో లగచర్లగా గా మార్చవద్దని.. ప్రజల నిర్ణయాన్ని గౌరవించి తక్షణమే డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని రద్దు చేయాలని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. గుమ్మడిదల మండలంలో డంపింగ్ యార్డు ఏర్పాటును వ్యతిరేకిస్తూ రైతు జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నిరసనకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మద్దతు తెలిపారు. ఆయనతోపాటు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు చింతా ప్రభాకర్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు పాల్గొన్నారు. సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు వల్ల ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. గుమ్మడిదల రైతులు బంగారం వంటి పంటలు పండిస్తారు. వారి భూములను మరో లగచర్లగా మార్చవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పక్కన పెట్టి దుర్మార్గంగా వ్యవహరిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ తరహా పాలన అమలు చేస్తున్నారని విమర్శించారు. వందలాది స్థానికులను అన్యాయంగా అరెస్ట్ చేస్తూ, రాత్రికి రాత్రి పనులు మొదలు పెట్టడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కోరిక మేరకు డంపింగ్ యార్డు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎయిర్ ఫోర్స్ అధికారులు సైతం ఇక్కడ డంపింగ్ యార్డు వద్దని జిల్లా కలెక్టర్కు తెలియజేశారని. హైకోర్టు కూడా రెండు సార్లు పనులు ఆపాలని చెప్పినప్పటికీ, ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ వేదికగా ఈ సమస్యపై పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నిర్ణయాన్ని గౌరవించి డంపింగ్ యార్డు ఏర్పాటును తక్షణమే రద్దు చేయాలి. లేదంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు చిమ్ముల జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి, కొలాన్ బాల్రెడ్డి, వెంకటేష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్ నరసింహారెడ్డి మద్దుల బాల్రెడ్డి సంతోష్ రెడ్డి, సదానంద రెడ్డి ముదిరాజ్ సంఘం నాయకులు జేఏసీ నాయకులు, రైతు సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి

- బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక నిర్ణయాలు
- దేశానికే ఆదర్శంగా తెలంగాణలో పాలన
- బీసీలు ఎస్సీల అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు
- చిత్తశుద్ధి ఉంటే సర్వేలో వివరాలు ఇవ్వాలి
- నీలం మధు ముదిరాజ్
- గాంధీభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉప ముఖ్యమంత్రిభట్టి, మంత్రి దామోదర రాజనర్సింహ
- పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



**జిన్నారం/ పటాన్‌చెరు ఫిబ్రవరి14 (నినాదం) :** సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరొకసారి రుజువు అయిందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం గాంధీభవన్ లోని ప్రకాశం హాల్లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ కాంగ్రెస్ నాయకులకు ప్రజెంటేషన్ ఇచ్చి అవగాహన కల్పించారు. అనంతరం నీలం మధు మీడియా తో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన బృహత్తర కార్యక్రమాలపై కాంగ్రెస్ నేతలకు సమగ్ర సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజలంతా సీఎం లొల్లిరేవంత్ రెడ్డి తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాల పై సంతోషంగా ఉన్నారన్నారు. బీసీలకు పెద్దపీట వేస్తూ ఎస్సీ వర్గీకరణకు చొరవ చూపిస్తూ ఈ రెండు వర్గాలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం దేశానికి ఆదర్శంగా నిలువబోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ బడుగులకు బలహీనవర్గాలకు అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో తీసుకువచ్చిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ విషయంలో బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు కుటిల రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. బడుగులు బలహీనవర్గాల బీసీలు, రాజకీయంగా ఎదిగితే ఎందుకంత కడుపు మంట అని బీఆర్ఎస్ నాయకులను ఆయన ప్రశ్నించారు. బీసీలు, ఎస్సీ వర్గాల ఓట్లు వేసుకుంటారని అయితే ఆ వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుంటే చూసి ఓర్వలేక పోతున్నారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వే లో కెసిఆర్ కేటీఆర్ కుటుంబ సభ్యులు తమ వివరాలు అందించకపోవడంతో పాటు తమ శ్రేణులు సైతం వివరాలు ఇవ్వకుండా నిరోధించడం బీసీలను అవమానించడమేనన్నారు. నిజంగా బీసీ ఎస్సీ వర్గాలపై బీఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే బీసీ కులగణన సర్వేలో పాల్గొని తమ వివరాలను నమోదు చేయించుకోవాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎంఎల్సీలు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అధికారుల సమన్వయంతో మినీ జాతర విజయవంతం

- భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశాం
- వనదేవతలను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్





**ములుగు ప్రతినిధి, (నినాదం) :** జిల్లాలోని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాల్లో జరుగుతున్న మినీ మేడారం జాతరను జిల్లా అధికారుల సమన్వయంతో విజయవంతం చేశామని, రానున్న మేడారం మహా జాతరకు ఇదే తరహాలో ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను ఆయన దర్శించుకోగా ఆలయ పూజార్లు గిరిజన సంప్రదాయ పద్ధతిలో కలెక్టర్‌కు ఆహ్వానం పలికి గద్దెల ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మినీ మేడారం జాతరను పురస్కరించుకొని ఇప్పటి వరకు ఐదు లక్షల మందికి పైగా భక్తులు అమ్మ వార్లను దర్శించుకున్నారని, మినీ మేడారం జరిగే ప్రదేశాలలో మూడు లక్షలకు పైగా మంది భక్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. మినీ మేడారం జాతర సందర్భంగా వచ్చే భక్తులతో పాటు ప్రతి శనివారం, ఆదివారం రోజులలో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, రానున్న ఆదివారాన్ని దృష్టిలో ఉంచుకొని అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. భక్తులకు ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు, సాయంకాలం 6 గంటల నుండి రాత్రి 9గంటల వరకు అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారని వివరించారు. మినీ మేడారం జరిగే గ్రామాలలో సైతం భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో మేడారం ఈవో రాజేందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి. రఫీక్, డిడబ్ల్యూఓ శిరీష, ఐటి డిఏఎస్ ఓ రాజ్ కుమార్, తహసీల్దార్లు జగదీశ్వర్, రవీందర్, సృజన్ కుమార్, పాల్గొన్నారు.

## హీరోయిన్ సంధ్య ఇలా మారిపోయిందా..?



వాలెంటైన్స్ డే.. ఈ సందర్భంగా థియేటర్లలో ఒకప్పటి ప్రేమకథలు చిత్రాలు మరోసారి సందడి చేస్తున్నాయి. అలాగే సినీప్రియుల మదిలో నిలిచిన అద్భుతమైన లవ్ స్టోరీ చిత్రాల్లో ప్రేమిస్తే ఒకటి. 2004లో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం. నిజ జీవితం ఆధారంగా తెరకెక్కించిన ఈ ప్రేమకథ అప్పట్లో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా కథ ప్రతి ఒక్కరిని హత్తుకుంది. అలాగే ఈ చిత్రంలోని సాంగ్స్ ఇప్పటికీ ఎక్కడో ఒకచోట వినిపిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఈ సినిమా లవ్ ఫెయిల్యూర్ కుర్రాళ్లకు ఎక్కువగా కనెక్ట్ అయ్యింది. ఈ చిత్రంలో కోలీవుడ్ హీరో భరత్, సంధ్య హీరోహీరోయిన్లుగా నటించి మెప్పించారు. వీరిద్దరి యాక్టింగ్ ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టించింది. ఇక ఈ సినిమాతోనే వెండితెరకు కథానాయికగా పరిచయమయ్యింది సంధ్య. మొదటి సినిమాతోనే తెలుగులో ఆమెకు మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ తర్వాత సౌత్ ఇండస్ట్రీలో ఆమెకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రేమిస్తే సినిమాతో వచ్చిన స్టార్ డమ్ ఆ తర్వాత కాపాడుకోలేకపోయింది సంధ్య. హీరోయిన్ గానే కాకుండా సహాయ నటిగా కనిపించింది. తెలుగు, తమిళంలో పలు చిత్రాల్లో కీలకపాత్రలు పోషించింది. పవ్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన అన్నవరం సినిమాలో పవన్ చెల్లిగా కనిపించింది. అందం, అభినయంతో వెండితెరపై సందడి చేసిన సంధ్యకు అనుకున్నంతగా అవకాశాలు మాత్రం రాలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకే ఆమె సినిమాలకు దూరమయ్యింది. 2015లో చెన్నైకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అర్జున్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరిద్దరి వివాహం గురువాయూర్ ఆలయంలో జరిగింది. వీరికి ఒక పాప జన్మించింది. ప్రస్తుతం సంధ్య తన ఫ్యామిలీ తో లైఫ్ ఎంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం సంధ్య లేటేస్ట్ ఫోటోస్ నెట్టింట వైరలవుతుండగా.. అందులో సంధ్య లుక్ చూసి ఆశ్యర్యపోతున్నారు నెటిజన్స్.

## కొన్ని కండీషన్స్ ఎంతో కోల్పోయా : మృనాల్‌ఠాగూర్



మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుని ఇండస్ట్రీలోనే సెన్సేషన్ అయ్యింది. అయితే కెరీర్ తొలినాళ్లల్లో తన తల్లిదండ్రులు పెట్టిన కండిషన్ వల్ల ఎన్నో సినిమా ఆఫర్స్ కోల్పోయానని తెలిపింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా? హీరోయిన్ మృణాల్ ఠాకూర్. సీతారామం సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2022లో విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని సాధించింది. ఈ సినిమాతో పాన్ ఇండియా లెవల్లో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాల్లో నటించింది. కాలేజీ రోజుల్లోనే మరాఠీ సీరియల్లో నటించింది మృణాల్. ఆ తర్వాత హిందీలో మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఆ తర్వాత హలో నందన్ సినిమాతో వెండితెరకు పరిచయమైంది. రాహుల్ జాదవ్ దర్శకత్వం వహించిన మరాఠీ భాషా చిత్రంలో ఆమె కథానాయికగా అరంగేట్రం చేసింది. ఈ సినిమా తర్వాత మరిన్ని ఆఫర్స్ అందుకుంది. ఈ క్రమంలోనే కెరీర్ తొలినాళ్లల్లో ఎన్నో ఆఫర్స్ కోల్పోయిందట. గతంలో ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. తాను ఎన్నో హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. కెరీర్ తొలినాళ్లల్లో తాను రొమాంటిక్ సీన్లలో నటించనని తన తల్లిదండ్రులు షరతు పెట్టారని.. దీంతో తాను చాలా హిట్ మూవీస్ కోల్పోయానని తెలిపింది. నటి కావాలనే తన కల చెదిరిపోతుందనే భయంతో ఆమె తన తల్లిదండ్రులతో మాట్లాడి.. రొమాంటిక్ చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపింది. ప్రస్తుతం మృణాల్ పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హెూనా హై, సర్దార్ సన్ 2, తుమ్ హై తో , డకోయిట్: ఎ లవ్ స్టోరీ వంటి చిత్రాల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఆమె 'డగోయిట్: ఎ లవ్ స్టోరీ' చిత్రంలో యాక్షన్ హీరోయిన్‌గా నటిస్తోంది. మొదట్లో ఈ సినిమాలో నటి శ్రుతి హాసన్ నటించాల్సి ఉంది. కానీ కొన్ని సమస్యల కారణంగా ఆమె ఆ ప్రాజెక్ట్ నుండి తప్పుకుంది. అడివి శేష్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాను నూతన దర్శకుడు షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.

## వాలెంటైన్స్‌డే మీకోసం కాదు
## కేవలం వాళ్లకోసమే

వాలెంటైన్స్‌డేకు సరికొత్త అర్థం చెప్పిన ఉపాసన



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఏదోక పోస్ట్ చేస్తుంటారు. అలాగే అప్పుడప్పుడు చరణ్, క్లింకారకు సంబంధించిన ఫోటోస్, మూవీ అప్డేట్స్ పై షేర్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటారు. తాజాగా ప్రేమికుల దినోత్సవం సందర్బంగా మెగా కోడలు ఉపాసన ఆసక్తికర పోస్ట్ చేసింది. వాలెంటైన్స్ దేకు సరికొత్త అర్థం చెబుతూ ఉపాసన షేర్ చేసిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతుంది. ఫిబ్రవరి 14న కేవలం కొందరి కోసమే అంటూ ఫన్నీగా పోస్ట్ చేసింది. ఇది చూసిన నెటిజన్స్ ఫన్నీగా రియాక్ట్ అవుతున్నారు. ఇంతకీ ఉపాసన ఏం పోస్ట్ చేసిందో తెలుసా.. ? ప్రస్తుతం ఉపాసన కొణిదెల చేసిన పోస్ట్ నవ్వులు పూయిస్తుంది. "వాలెంటైన్స్ డే అనేది 22 ఏళ్ళ. అంతకంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయిలకు సంబంధించినది. మీరు అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారు అయితే.. ఆంటీ దయచేసి ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కోసం ఎదురుచూడండి" అంటూ పోస్ట్ చేశారు ఉపాసన. ఆమె పోస్టుకు స్మైలీ ఎమోజీలను సైతం జత చేయడంతో నెట్టింట వైరలవుతుంది. ఉపాసన పోస్ట్ పై నెటిజన్స్ క్రేజీగా రియాక్ట్ అవుతున్నారు. ఇక చరణ్ సినిమాల విషయానికి వస్తే.. ఇటీవలే సంక్రాంతి కానుకగా గేమ్ ఛేంజర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చాడు. డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ పొలిటికల్ యాక్షన్ చిత్రంలో కియారా అద్వానీ, అంజలి, ప్రకాష్ రాజ్, శ్రీకాంత్ కీలకపాత్రలు పోషించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మిక్స్ టాక్ అందుకుంది. ప్రస్తుతం చరణ్ డైరెక్టర్ బుచ్చిబాబు సరన దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు.

## ఆ ముగ్గురు హీరోయిన్లు ఫొటో అందాలతో
## ఉక్కిరిబిక్కిరవుతున్న నెటిజన్లు




హీరోయిన్, ఒక్కో భామ ఒక్కో స్టైల్లో అందాలను ప్రదర్శిస్తుంటుంది. కొందరు బుల్లి బట్టలు వేసుకుని అందాలను ప్రదర్శిస్తుంటారు.. మరి కొందరు ట్రెడిషనల్ వేర్‌లో మైండ్ బ్లాక్ చేస్తుంటారు. ఒంపు సొంపులు కనిపించేలా మరి కొంత మంది ఎక్స్ పోజింగ్ చేస్తుంటారు. ఇక ఇన్ స్టాలో ప్రస్తుతం భామలు వదిలిన ఫోటోలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. వాలెంటైన్స్ డే స్పెషల్ అన్నట్టుగా ఒక్కొక్కరు ఒక్కోలా కనువిందు చేస్తున్నారు. ప్రభాస్ ఫౌజీతో పాన్ వరల్డ్‌గా ఫేమస్ కాబోతోంది ఇమాన్వీ. ఇప్పటికే ఈ మూవీ సెట్‌లో ఈ భామ సందడి చేసింది. ప్రభాస్ పెట్టిన ఫుడ్‌ను కూడా టేస్ట్ చేసింది. అన్ని రకాల వంటల్ని చూసి ఇమాన్వీ మైండ్ తిరిగిపోయి ఉంటుంది. ఇక ఈ భామ ఇప్పుడు క్యూట్‌గా పోజులు పెట్టి అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఇక వితిక అయితే పదేళ్ల వెనక్కి వెళ్లింది. పడ్డానండి ప్రేమలో సినిమా టైంలోని ఫోటోలను షేర్ చేసింది. వరుణ్ సందేశ్‌తో చేసిన ఈ సినిమాతోనే వీరి ప్రయాణం మొదలైందన్న సంగతి తెలిసిందే. ఇక తమ పరిచయానికి పదేళ్లు అన్నట్టుగా వితిక ఇలా పాత ఫోటోల్ని వదిలింది. ఈ పదేళ్లలో వీరిద్దరూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా స్రవంతి చొక్కారపు.. కుర్రాళ్లు చొక్కాలు చించుకునేట్టుగా చేసింది. తన ఎద అందాలను చూపించీ చూపించుకుండా.. వదిలిన ఫోటోలతో ఇన్ స్టాలో అగ్గి రాజేసినట్టు అయింది. స్రవంతి దెబ్బకు నెటిజన్లు అంతా నోరెళ్లబెట్టేస్తున్నారు. అమ్మో.. అంటూ ఆ అందాల ఆరబోతని చూసి కామెంట్లు పెడుతున్నారు. సోషల్ మీడియాలో బ్యూటీలు ఇలా అందాలను ప్రదర్శిస్తూనే ఫాలోయింగ్‌ను పెంచుకుంటారు. ఇక వాలెంటైన్స్ డే అంటూ కొందరు భామలు మరింతగా కుర్రాళ్లను కవ్విస్తున్నారు. అషూ, ఆండ్రియా వంటి వారు కూడా రకరకాల ఫోటోలను వదులుతూ నెట్టింట్లో నానా హంగామా చేస్తున్నారు. నిరుపమ్ పరిటాల అయితే ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్నాడు.

## యూత్ ఆడియెన్స్‌కు
## కిక్కిచ్చేలా బ్యూటీ పోస్టర్



ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం వంటి హిట్ చిత్రాల్లో తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్న అంకిత్ కొయ్య ఇందులో హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్యూటీ'. 'త్రిబాణదారి బార్బరిక్' అంటూ ఓ మైథలాజికల్ థ్రిల్లర్ మూవీతో వానరా సెల్యూలాయిడ్ ఆడియెన్స్‌ను మెప్పించేందుకు ఈ చిత్రంతో రెడీ అవుతోంది. వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'బ్యూటీ' చిత్రానికి సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. 'గీతా సుబ్రమణ్యం', 'హలో వరల్డ్', 'భలే ఉన్నాడే' ఫేమ్ వర్ధన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కె ఆర్ బన్సాల్ నిర్మించారు. నీలఖి హీరోయిన్ గా నటించారు. తాజాగా 'బ్యూటీ' అనే టైటిల్‌ను ప్రకటించడంతోపాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. మోషన్ పోస్టర్‌లో చూపించిన బీచ్, రోడ్డు, ఇళ్లు..ఆ తరువాత చివర్లో హీరో హీరోయిన్లను రొమాంటిక్‌గా చూపిస్తూ టైటిల్‌ను చూపించిన తీరు అద్భుతంగా ఉంది. యూత్ ఆడియెన్స్‌కు కిక్కిచ్చేలా ఉంది పోస్టర్. నరేష్, వాసుకి, నంద గోపాల్, సోనియా చౌదరి, నితిన్ ప్రసన్న, మురళీ గౌడ్, ప్రసాద్ బెహరా కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌గా శ్రీ సాయి కుమార్ దారా పని చేస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.

## ఆకట్టుకుంటున్న
## హరిహరవిరమల్లు పోస్టర్



హరి హర వీరమల్లు నుంచి వాలెంటైన్స్ డే సందర్భంగా ఓ కూల్ పోస్టర్‌ను వదిలారు. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ ఈ పోస్టర్‌లో ఎంతో చూడముచ్చటగా కనిపిస్తున్నారు. ఈ ఇద్దరికి మంచి రొమాంటిక్ సాంగ్ కూడా ఉన్నట్టుగా కనిపిస్తోంది. కొల్లగొట్టినాదిరో అంటూ సాగే రెండో పాటను ఫిబ్రవరి 24న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ రెండో పాటకు సంబంధించిన అప్డేట్ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. మాట వినాలి అంటూ వదిలిన ఫస్ట్ సింగిల్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు ఆలస్యం అవుతూనే వస్తోంది. మార్చి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తారని యూనిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మధ్యలో ఈ మూవీని వాయిదా వేస్తారని అన్నారు. రెండు పార్టులుగా సినిమాను విడగొట్టిన సంగతి తెలిసిందే. మొదటి పార్టుని చాలా వరకు క్రిష్ కంప్లీట్ చేశాడు. కానీ ఇప్పుడు ఈ ప్యాచ్ వర్క్‌లు మిగతా పనుల్ని ఏఎం రత్నం కొడుకు జ్యోతి కృష్ణ కంప్లీట్ చేస్తున్నాడు. హరి హర వీరమల్లు రెండో పార్ట్ మొత్తాన్ని కూడా జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తాడు. అసలు ఈ మొదటి పార్ట్ షూటింగ్ ఎప్పుడు ఫినిష్ అవుతుందా? అని అంతా ఎదురుచూస్తున్నారు. చెప్పిన టైంకి సినిమాను డెలివరీ చేస్తారా అనే అనుమానం అందరిలోనూ ఉంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741